ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -32 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 21 జనవరి 2026

# నాలెడ్జ్ ఎకానమీ మీదనే దేశ ఆర్థిక వ్యవస్థ

## లక్ష కోట్ల పెట్టుబడి..

### దావోస్ లో ఆర్ఎంజెడ్ ప్రకటన

- విశాఖ, రాయలసీమలో డిజిటల్
- ఇన్‌ఫ్రా ఇండస్ట్రియల్, లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటు
- సదస్సులో సీఎం చంద్రబాబు కీలక భేటీలు
- ఐబీఎం చైర్మన్ అర్వింద్ కృష్ణతో సమావేశం
- క్వాంటమ్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుకు వినతి
- ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ ఓకే
- ఆ దేశ ఆర్థిక మంత్రితో ముఖ్యమంత్రి భేటీ
- గూగుల్ క్లౌడ్ సీఈవోతోనూ సమావేశం
- విశాఖలో ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై చర్చ
- రామ్మోహన్ నాయుడు, లోకేశ్, భరత్ హాజరు




అమరావతి,**జనవరి 20 ఆంధ్ర ప్రగతి** : రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రానుంది. దాదాపు 91,000 కోట్ల రూపాయల పెట్టుబడితో లక్ష మందికి ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఆర్ఎంజెడ్ ముందుకొచ్చింది. దావోస్ ఆర్థిక సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం, ఆర్ఎంజెడ్ ఈ విషయాన్ని ప్రకటించాయి. డిజిటల్ ఇన్‌ఫ్రా, ఇండస్ట్రియల్, లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుకు ఆర్ఎంజెడ్ సంసిద్ధత వ్యక్తం చేసింది.మిగతా 2లో...

# ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు

### రాష్ట్ర భూ భాగంలో 2047 నాటికి 50 శాతం గ్రీనరీ

- గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుల్లో స్వజాతి వృక్షాలకు ప్రాధాన్యం
- తీర ప్రాంతాల్లో పెనుగాలులు, ఉప్పు నీటిని తట్టుకునే మొక్కల పెంపకం
- నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు సన్నద్ధం కావాలి
- అటవీశాఖతో పాటు వివిధ శాఖల అధిపతులతో పవన్ కళ్యాణ్ సమీక్ష

అమరావతి,**జనవరి 20 ఆంధ్ర ప్రగతి**



రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే గ్రీన్ కవర్ ప్రాజెక్టులో అన్ని శాఖలు త్రికరణ శుద్ధిగా భాగస్వామ్యం తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు ఉగాదిలోపు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు కావాలని ఆదేశించారు. పరిశ్రమల శాఖ.. కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటేందుకు, తీర ప్రాంతాల్లో పెనుగాలులు, ఉప్పు నీటిని తట్టుకునే మొక్కల పెంపకానికి సిద్ధం కావాలని నిర్దేశం చేశారు. గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుల్లో స్వజాతి వృక్ష జాతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత వర్గాలకు సూచనలు చేశారు. మంగళవారంమిగతా 2లో...

# నా బాస్ నబిన్

## మోడీ చమత్కారం

- బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా
- పార్టీ కార్యాయలంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ
- హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ
- వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగ ప్రసంగం



న్యూఢిల్లీ,**జనవరి 20 ఆంధ్ర ప్రగతి** భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ తదితరులు హాజరయ్యారు. నితిన్ నబిన్ ఎన్నికైనట్లు పత్రాన్ని డాక్టర్ కె.లక్ష్మణ్ అందచేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. భారత్ మాతాకీ జై అంటూమిగతా 2లో...

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

### ఒక తరం అభివృద్ధి చెందేలా ప్రభుత్వ నిర్ణయాలు

### 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్'పై చర్చలో సీఎం చంద్రబాబు

**జనవరి 20 ఆంధ్ర ప్రగతి**

అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేయాలన్న సంకల్పంతోనే వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానాన్ని అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కుటుంబంలోని ఒక తరానికి మేలు చేయాలన్నారు. తన ఆలోచనలు ఎప్పుడూ ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిపైనే ఉంటాయని చెప్పారు. దావోస్ ఆర్థిక సదస్సులో పలువురు పారిశ్రామికవేత్తలతో ఆయన భేటీ అయ్యారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానంపైమిగతా 2లో...




# ఏఐతో మెరుగైన పాలన

- ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యం
- ఆసక్తి కనబర్చిన రాయల్ ఫిలిప్స్
- హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటుపై చర్చ

హైదరాబాద**జనవరి 20 ఆంధ్ర ప్రగతి**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో తెలంగాణతో భాగస్వామ్యమయ్యేందుకు ప్రముఖ హెల్త్ టెక్ సంస్థ రాయల్ ఫిలిప్స్ ఆసక్తి చూపింది. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు అవకాశాలపై కూడా చర్చించేందుకు ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక వేదిక-2026 వార్షిక సమావేశాల్లో భాగంగా స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం ఫిలిప్స్ గ్లోబల్ నాయకత్వంతో భేటీ అయ్యారు. రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ గ్లోబల్ హెడ్ జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ.. ఏఐ రంగంలో తెలంగాణ చేపడుతున్న కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత సేవలపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంమిగతా 2లో...



# ధాన్యం కొన్న వెంటనే నగదు జమ

### అధికారులకు మంత్రి నాదెండ్ల ఆదేశం



విజయవాడ,**జనవరి 20 ఆంధ్ర ప్రగతి**

ఇకపై ఉదయం ధాన్యం కొంటే.. అదే రోజు సాయంత్రానికి నగదు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. రబీ ధాన్యం కొనుగోలుకు పూర్తిస్థాయిలో సిద్ధంమిగతా 2లో...

# చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

### ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం




హైదరాబాద్,**జనవరి 20 ఆంధ్ర ప్రగతి** వాహన చలాన్లపై వాహనదారులను వేధింపులకు గురి చేయవద్దని ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది.మిగతా 2లో...

# సిట్ ఎదుట 7 గంటలు

### ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావును విచారించిన అధికారులు

- నాకు సంబంధం లేదన్న మాజీమంత్రి
- ఆధారాలు ఉన్నాయి కాబట్టే పిలిచామన్న పోలీసులు
- ఉంటే ఆధారాలు చూపాలన్న హరీశ్
- ఏసీపీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనలు, అరెస్టులు
- పరిస్థితి ఉద్రిక్తం.. పలువురిని అదుపులోకి తీసుకున్న అధికారులు

హైదరాబాద్,**జనవరి 20 ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో ప్రకంపనలు రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావును సిట్ అధికారులు దాదాపు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా విచారించారు. మధ్య మధ్యలో విరామమిస్తూ అధికారులు హరీశ్‌రావుకు ప్రశ్నలు సంధించగా మధ్యలో హరీశ్‌రావు సైతం సిట్ అధికారులకు మిగతా 2లో...




# తదుపరి దర్యాప్తు అవసరమా ?

- వైఎస్ వివేకా హత్య కేసు..
- సీబీఐని ప్రశ్నించిన ధర్మాసనం
- ఎవరిని విచారించాలనుకుంటున్నారో చెప్పాలని ఆదేశం
- తదుపరి విచారణ ఫిబ్రవరి 5కి వాయిదా

న్యూఢిల్లీ,**జనవరి 20 ఆంధ్ర ప్రగతి**

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా? అనే అంశంపై సీబీఐని సుప్రీంకోర్టు స్పష్టంగా ప్రశ్నించింది. ఎవరిని కస్టడీలోకి తీసుకునిమిగతా 2లో...



# ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు

(మొదటి పేజీ తరువాయి)

వెళగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో అటవీశాఖతో పాటు వివిధ శాఖల అధిపతులు, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుపై చర్చించారు. ప్రాజెక్టు ప్రణాళికలు, నిధుల కేటాయింపు తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపు ప్రాజెక్టుకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.. రాష్ట్రం మొత్తం భూ భాగంలో 2047 నాటికి 50 శాతం పచ్చదనంతో నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకోసం 32.60 లక్షల ఎకరాల్లో మొక్కలు నాటాల్సి ఉంది. ఈ లక్ష్యంలో భాగంగా 2030 నాటికి 37 శాతం పచ్చదనం నింపాల్సి ఉందన్నారు.. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం గ్రీనరి ఉండగా.., వచ్చే నాలుగేళ్లలో మరో 7 శాతం గ్రీనరీ పెంచాల్సి ఉంది. అందుకోసం 9 లక్షల హెక్టార్లలో చెట్లను నాటాలని పిలుపునిచ్చారు.. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు భాగస్వామ్యం పోషించాల్సి ఉంది. అందులో ఉద్యానవన శాఖ 12 శాతం మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాల్సి ఉంది.. ప్రతి మొక్కా పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడాలి.. వీటితోపాటు అటవీ, పర్యావరణ శాఖలు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలు, నీటిపారుదల శాఖ, పాఠశాల విద్యాశాఖ, రోడ్లు భవనాల



శాఖ, పరిశ్రమల శాఖ, వ్యవసాయ శాఖ, కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న రైల్వే తదితర శాఖలు తమ తమ పరిధిలో లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉందన్నారు జాతీయ రహదారులకి ఇరువైపులా మొక్కలు నాటే సంప్రదాయం ఉంది.. దీన్ని రాష్ట్ర పరిధిలోని రహదారుల నిర్మాణంలోనూ అమలు చేయాలి అన్నారు పవన్.. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టు కూడా గ్రీన్ కవర్ పెంపునకు దోహదపడుతుంది.. 970 ఎకరాల తీర ప్రాంతం వెంబడి 40 శాతం అటవీ శాఖ పరిధిలో ఉండగా, మిగిలిన భూభాగంలో ప్రాజెక్టుని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరం అయిన ప్రణాళికలు ఆయా శాఖలు సిద్ధం చేయాలి. తీర ప్రాంతం వెంబడి ఉన్న ప్రాంతంలో అక్కడ వాతావరణ పరిస్థితులకు తట్టుకునే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పారిశ్రామిక కారిడార్లలో కాలుష్య నియంత్రణకు తోడ్పడే మొక్కలను పెంచాలి. రైతుల భూముల్లో వారికి దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించే పండ్ల రకాల మొక్కలు పెంచాలి. కాలువగట్లు, చెరువుల గట్ల వెంబడి కూడా పండ్ల మొక్కలు నాటాలి. మనం నాటే ప్రతి మొక్క పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడే స్వజాతి మొక్కలు ఉండేలా చూసుకోవాలి. అందుకు సంబంధించి శాఖల వారీ యాక్షన్ ఎ÷-లాన్ అవసరం అన్నారు.. నిర్దేశిత సమయంలో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై ప్రణాళికలు సిద్ధం చేయండి. బ్జడెట్ కేటాయింపులు ముఖ్యమంత్రి తో చర్చిస్తాం.. లక్ష్యాలకు అనుగుణంగా కార్యచరణ సిద్ధం చేసే బాధ్యతను యంత్రాంగం నిబద్ధతతో ముందుకు తీసుకువెళ్లాలి.. అన్ని సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఫిబ్రవరి 5వ తేదీన జరిగే తదుపరి సమావేశానికి పూర్తి స్థాయి ప్రణాళికలతో రావాలని అన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

# ఏఐతో మెరుగైన పాలన

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా విడుదల చేసిన 'తెలంగాణ నెక్ట్స్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-2030' గురించి ప్రతినిధి బృందం వివరించింది. 2030 నాటికి 250 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఆర్థిక వ్యవస్థ నిర్మించడమే ఈ విధాన లక్ష్యమని, మెడికల్ ఎలక్ట్రానిక్స్ సహా అనుబంధ రంగాలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు.

÷ఖఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఔషధ తయారీ, పరిశోధనాభివృద్ధి (ఆర్ అండ్ డీ) రంగాల్లో ప్రపంచ స్థాయి, స్థిరమైన పారిశ్రామిక క్లస్టర్‌ను తెలంగాణలో నిర్మిస్తున్నామని చెప్పారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఔటర్ రింగ్ రోడ్ , రీజినల్ రింగ్ రోడ్ మధ్యనున్న ప్రాంతంలో పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ తయారీ, లాజిస్టిక్స్ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కొత్త లైఫ్ సైన్సెస్ విధానం, ఔషధ తయారీ వ్యూహాలు కలిసి తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు పునాది వేస్తాయని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే 2,000కు





పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు, బలమైన ఐటీ?లైఫ్ సైన్సెస్?హెల్త్ కేర్ టాలెంట్ బేస్, జీనోమ్ వ్యాలీ, 300 ఎకరాలకుపైగా విస్తరించిన మెడికల్ డివైసెస్, మెడికల్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఉన్నాయని మంత్రి వివరించారు. హైదరాబాద్ వైద్య పర్యాటకానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఇక్కడి ఆస్పత్రులు ఇప్పటికే క్రిటికల్ కేర్, అంబులెన్స్ సేవలు వంటి రంగాల్లో ఏఐను సమర్థవంతంగా వినియోగిస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులో హైదరాబాద్‌ను ఏఐకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏఐ సిటీని నిర్మిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'ఇదే సరైన సమయం. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయడానికి ఇది ఉత్తమ అవకాశమని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణకు వచ్చి.. జీనోమ్ వ్యాలీని సందర్శించాలని మంత్రి ఫిలిప్స్ నాయకత్వాన్ని ఆహ్వానించారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఇప్పటికే మెడ్ ట్రానిక్, ఒలంపస్, జీఈ వంటి అగ్రశ్రేణి సంస్థల ఎంబెడెడ్ ఇంజినీరింగ్, ఆర్ అండ్ డీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ.. ఆరోగ్య రంగంలో తెలంగాణ చేపడుతున్న ఏఐ ఆధారిత మార్పు అత్యంత ప్రశంసనీయమని అన్నారు. తమ నెదర్లాండ్స్ ప్రధాన కార్యాలయాన్ని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సందర్శించాలని ఆయన ఈ సందర్భంగా ఆహ్వానించారు.

# నా బాస్ నబిన్ : మోడీ చమత్కారం

(మొదటి పేజీ తరువాయి)

తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ఆయన.. 'ముందుగా మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక సాధారణ కార్యకర్తనైన నన్ను పార్టీలోనే అత్యంత ఉన్నతమైన పదవికి చేరేలా చేశారు. నేను మీకు తలవంచి నమస్కరిస్తున్నాను' అని అన్నారు.జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా.. ప్రధాని మోదీపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిరంతరంగా దేశం కోసం పాటుపడుతున్న తీరును సాధారణ కార్యకర్తలమైన తాము గమనిస్తూనే ఉన్నామన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోదీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్‌కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు. ప్రజల ఎమోషన్స్‌తో కనెక్ట్ అయ్యే వారే గొప్ప నాయకులు అవుతారని నాకు అప్పుడు అర్థమయింది' అని చెప్పారు. సందర్భంగా నితిన్ నబీన్ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రభుత్వం



తిరుప్పరన్కుంద్రం కొండపై కార్తీగై దీపం పండుగ జరగకుండా ఆపడాన్ని ఆయన తప్పుబట్టారు. సోమనాథ్, రామ సేతు, ఇతర చిహ్నాల గురించి మాట్లాడితే ప్రతిపక్ష పార్టీలు అసహనానికి గురవుతాయని అన్నారు. రామసేతు లేదు అనే వారికి, కార్తీగై దీపం పండుగను అడ్డుకునే వారికి భారత రాజకీయాల్లో చోటులేదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నితిన్ నబీన్‌ను ప్రశంసించారు. ఇప్పుడు నబీన్ తనకు బాస్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. నబీన్ తనకు బాస్ అని, తాను సాధారణ పార్టీ కార్యకర్త అని వ్యాఖ్యానించారు. 'భాజపాలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. భాజపాలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్యయుతంగానే ఉంటాయి. దేశసేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. గతంలో అద్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించాం. అందరి కృషితోనే మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగింది. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది. భాజపా కార్యకర్తను అనిపించుకోవడమే నాకు గర్వకారణం. భాజపాలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతిఒక్క


కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారతాయి.. లక్ష్యం మారదు. నాయకత్వం మారినా.. మన గమ్యం మారదు. భాజపా చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని మోదీ అన్నారు.

45 ఏళ్ల నితిన్ నబీన్ కమల దళపతిగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. పార్టీ చరిత్రలోనే చిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ఆయన సాధించారు. ఉమ్మడి బిహార్ నుంచి పార్టీ అధ్యక్ష స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ నిలిచారు. ప్రమాణ కార్యక్రమానికి పలు రాష్ట్రాల నేతలు, ఎంపిలు, కేంద్రమంత్రులు హాజరయ్యారు.

# నాలెడ్జ్ ఎకానమీ మీదనే దేశ ఆర్థిక వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

దావోస్ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం పలు కీలక సమావేశాల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. సీఎం చంద్రబాబుతో ఐబీఎం ఛైర్మన్, సీఈవో అర్విండ్ కృష్ణ సమావేశమయ్యారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుపై చర్చించారు. రాష్ట్రంలో క్వాంటమ్ ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పాలని ఈ సందర్భంగా ఐబీఎం ఛైర్మన్‌ను చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో పది లక్షల మంది యువతకు ఐబీఎం శిక్షణ ఇవ్వాలని ఈ సమావేశంలో పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కోరారు. దేశవ్యాప్తంగా 50 లక్షల మంది యువతకు ఏఐలో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లుగా అర్విండ్ వెల్లడించారు. రాష్ట్ర ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌తో చంద్రబాబు సమావేశమయ్యారు. విశాఖ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందుతుందని ఈ సందర్భంగా కురియన్‌కు చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు లోకేశ్, టీజీ భరత్ పాల్గొన్నారు. విశాఖ, ఉమ్మడి అనంతపురం జిల్లా టేకులోడులో ప్రఖ్యాత రియల్ ఎస్టేట్ సంస్థ ఆర్ఎంజెడ్ భవిష్యత్ తరం డిజిటల్ ఇన్‌ఫ్రా, ఇండస్ట్రియల్, ఇన్‌ఫ్రా, లాజిస్టిక్స్ పార్కులను ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మంత్రి లోకేశ్, ఆర్ఎంజెడ్ ఛైర్మన్ సమక్షంలో ఈ ప్రకటన చేశారు. ఆర్ఎంజే సంస్థ 10 బిలియన్ డాలర్ల (రూ.91 వేలకోట్లు) పెట్టుబడితో, లక్ష మందికి ఉద్యోగావకాశాలు కల్పించే ప్రతిపాదనలు చేసింది. వీటికి సూత్రప్రాయంగా అంగీకరించారు.విశాఖ కాపులుప్పాడలోని ఫేజ్-1 ఐటీ పార్కులో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) పార్కు అభివృద్ధి చేయాలని ఆర్ఎంజెడ్ ప్రతిపాదించింది. పది మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తామని పేర్కొంది.విశాఖపట్నం రీజియన్ పరిధిలో ఒక గిగావాట్




సామర్థ్యంతో హైపర్ స్కేల్ డేటా క్లస్టర్‌ను 500 నుంచి 700 ఎకరాల్లో ఏర్పాటు చేస్తామని ఆర్ఎంజెడ్ ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు డిజిటల్, ఏఐ వర్క్‌లోడ్‌కు సహకరిస్తుంది. హరిత విద్యుత్తు వినియోగంతో ఈ డేటా క్లస్టర్‌ను నడుపుతామని వెల్లడించింది.ఉమ్మడి అనంతపురం జిల్లాలో టేకులోడు ఇండస్ట్రియల్ పార్కులో 1000 ఎకరాల్లో ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ పార్కును స్థాపిస్తామని ఆర్ఎంజెడ్ వెల్లడించింది. ఈ పార్కులో ఇండస్ట్రియల్ యాంకరింగ్, తయారీ పరిశ్రమ, వేర్ హౌసింగ్, లాజిస్టిక్స్ వ్యవహారాలు ఉంటాయని పేర్కొంది.

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

చర్చ జరిగింది. భారతదేశం ఇప్పుడు ఉత్పత్తి రంగం వైపు చూస్తోందని, దానిని అందిపుచ్చుకునే దిశగా ఈ సరికొత్త విధానం తెచ్చామని చంద్రబాబు అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పారిశ్రామికవేత్తలు కావాలనుకునేవారికి మార్గనిర్దేశం చేస్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. ఎంఎ స్ఎంఈలను ప్రోత్సహించడం ద్వారా లోకల్ బ్రాండ్లకు మద్దతుగా ఉంటున్నామని చెప్పారు. గతేడాది మహిళా దినోత్సవం నాడు లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను చేస్తామని ప్రకటించామని, విడతల వారీగా మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేస్తామని చెప్పారు.

"నైపుణ్యం ఉన్న మానవ వనరులను కంపెనీలకు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇలా చేయగలిగితేనే రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజలు కూడా అభివృద్ధి సాధిస్తారు. ఎన్నో రంగాల్లో అభివృద్ధి జరుగుతోంది పారిశ్రామికవేత్తలుగా ఎదిగాక ఉత్పత్తులను తయారు చేయడంతో పాటు బ్రాండింగ్‌నూ మార్కెట్ చేయడం అత్యవసరం. డ్వాక్రా మహిళల ఉత్పత్తులకూ బ్రాండింగ్ కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని సీఎం అన్నారు.

# ధాన్యం కొన్న వెంటనే నగదు జమ

(మొదటి పేజీ తరువాయి)

కావాలని.. రైతు సేవా కేంద్రాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 6,83,623 మంది రైతుల నుంచి రూ.9,890 కోట్ల విలువైన 41.69 లక్షల టన్నుల ధాన్యం సేకరించామని.. అందులో రూ.9,800 కోట్లు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలోని పౌరసరఫరాలశాఖ కమిషనరేట్‌లో ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. తిరుపతి, నెల్లూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కొనసాగుతుందని ఆయన వివరించారు. 'రైతులు ఇబ్బంది పడకుండా తొలిసారిగా ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ధాన్యం తరలిస్తున్నాం. తేమ శాతం, జీపీఎస్, రవాణా సమస్యలు సమర్థంగా అధిగమించాం' అని మనోహర్ పేర్కొన్నారు. రబీలోనూ గోతాలు, రవాణా, నిల్వ సౌకర్యాల్లోనూ ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఢిల్లీరావు, అధికారులు పాల్గొన్నారు.

# సిట్ ఎదుట 7 గంటలు

(మొదటి పేజీ తరువాయి)

రివర్స్ ప్రశ్నలు వేసినట్టు తెలుస్తోంది. ఒకవైపు హరీశ్‌రావును ప్రశ్నించే ప్రక్రియ జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో కొనసాగుతుండగా.. వెలుపల భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు హరీశ్‌రావుకు మద్దతుగా చేసిన నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. కార్యాల యం వైపు దూసుకొస్తున్న కార్యకర్తలను సాయుధ పోలీసులు పలుమార్లు వెనక్కి నెట్టేయడం, వినకు ండా తోసుకు వచ్చినవారిని అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించడం వంటి చర్యలు పలుమార్లు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో అందరి దృష్టినీ ఆకర్షించిన హరీశ్‌రావు విచారణ అంకం వివరాల్లోకి వెళ్తే.. ఫోన్‌ట్యాపింగ్ కేసులో సిట్ ఇచ్చిన నోటీసు మేరకు హరీశ్‌రావు.. ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, అనుచరులు వెంట రాగా మొదట బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ కొద్దిసేపు కార్యకర్తలు, నాయకులతో మాట్లాడిన హరీశ్‌రావు తిరిగి జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి ఉదయం 11 గంటల ప్రాంతంలో చేరుకున్నారు. వెలుపల వేచి ఉన్న మీడియా ప్రతినిధులకు అభివాదాలు తెలుపుతూ రాజకీయ కక్షతోనే సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకే సిట్ అధికారులు తనను పిలిచారనీ, ఇదంతా ఒక డ్రామా అంటూ ఏసీపీ కార్యాలయంలోకి వెళ్లారు. లోపల హరీశ్‌రావు కోసం వేచి ఉన్న సిట్ అధికారులు నగర స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ విజయ్ కుమార్, మహేశ్వరం డీసీపీ నారాయణ్‌రెడ్డి, గ్రేహౌండ్స్ ఆపరేషన్స్ కమాండెంట్ రవీందర్, జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి విచారణను ప్రారంభించారు.

హరీశ్‌రావును మొదట ఎందుకు పిలిపించినట్టో కారణాలు తెలిపిన అధికారులు.. అనంతరం ప్రశ్నించడం మొదలు పెట్టారు. ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో ఇప్పటి వరకు తాము విచారించిన అధికారులు మీ పేరునే చాలా సందర్భాల్లో బయటపెట్టారు. ఇందులో మీ పాత్ర ఎంత అని ప్రశ్నించగా.. అందుకు మీ వద్ద ఉన్న ఆధారాలు ఏంటనీ హరీశ్‌రావు ఎదురు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, ఓ ప్రయివేటు న్యూస్ ఛానెల్ సీఈఓ శ్రవణ్‌రావులు చాలా సార్లు మీరిచ్చిన ఆదేశాలు, పంపిన ఫోన్ నెంబర్లు, తెలిపిన పేర్ల ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ జరిపి, సమాచారాన్ని మీకు పంపినట్టు తెలిపారని సిట్ అధికారులు తెలపగా .. తాను హోం మంత్రిని కాదనీ, తనకు ఈ విషయంతో సంబంధం లేదని హరీశ్‌రావు సమాధానం ఇచ్చినట్టు సమాచారం. శ్రవణ్‌రావు ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించి సేకరించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి సమీపంలోని భవనంలో అమర్చి ట్యాపింగ్ వ్యవహారాన్ని జరపడం వెనక మీ హస్తం ఉందంట కదా అనే ప్రశ్నకుఢ అనేక మంది అనేక విషయాలు చెప్తుంటారు, వాటన్నిటినీ నమ్మేస్తామా అంటూ హరీశ్‌రావు సమాధానమిచ్చినట్టు తెలుస్తోంది. ప్రశ్నల పరంపరను అధికారులు కొనసాగించగా.. నాకు సంబంధం లేనివి, నేను తలదూర్చని, నాకు తెలియని ప్రశ్నలు వేస్తే ఎలా అంటూ హరీశ్‌రావు ఎదురు ప్రశ్నించినట్టు సమాచారం. శ్రవణ్‌రావు, ప్రభాకర్‌రావుతో పాటు తాము ఇది వరకు అరెస్ట్ చేసి ప్రశ్నించిన అధికారులతో హరీశ్‌రావు పలుమార్లు మాట్లాడిన ఆధారాలు తమ దగ్గర ఉన్నాయనీ, ముఖ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంతో పాటు అంతకముందు జరిగిన ఉప ఎన్నికల సందర్భంలో సదరు అధికారులతో పలుమార్లు మాట్లాడిన ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని సిట్ అధికారులు సూటిగా ప్రశ్నించగాఢ కొన్ని సందర్భాల్లో మాట్లాడుతూ ఉంటాం, అంత మాత్రానా తప్పు చేసినట్టా అని కూడా హరీశ్‌రావు అధికారులకు చెప్పినట్టు తెలిసింది. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అప్పటి డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌లను ఎందుకు మీరు ప్రశ్నించరని కూడా హరీశ్‌రావు సిట్ అధికారులను నిలదీసినట్టు సమాచారం.

# చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

(మొదటి పేజీ తరువాయి)

వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వసూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కాగా.. గత సంవత్సరం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది. కొద్దిరోజుల క్రితం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్-అలైవ్ పేరుతో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులకు పోలీసులు చలానాలు వేయగానే.. వారి బ్యాంకు ఖాతా నుంచి ఆ మొత్తం ఆటోమెటిక్‌గా చెల్లింపు జరిగిపోయేలా సరికొత్త వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరముందని చెప్పారు.

# తదుపరి దర్యాప్తు అవసరమా ?

(మొదటి పేజీ తరువాయి)

విచారించాలనుకుంటున్నారో, ఏయే అంశాలపై మరింత విచారణ అవసరమో వివరంగా తెలపాలని ధర్మాసనం ఆదేశించింది. అనంతరం కేసు విచారణను ఫిబ్రవరి 5కి వాయిదా వేసింది.

వివేకా హత్య కేసులో తదుపరి దర్యాప్తుపై ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన కుమార్తె సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. సునీత తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు సూచనల మేరకు ట్రయల్ కోర్టును ఆశ్రయించినప్పటికీ, తమ పిటిషన్‌లో ప్రస్తావించిన కీలక అంశాలను పూర్తిగా పరిగణలోకి తీసుకోలేదని ఆయన తెలిపారు. పిటిషన్‌లో లేని అంశాల ఆధారంగా పరిమిత స్థాయిలో మాత్రమే పాక్షిక దర్యాప్తుకు అనుమతిచ్చారని, ఇది న్యాయసమ్మతం కాదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ, కేసులో ఇంకా దర్యాప్తు అవసరమా అనే విషయంపై సీబీఐ స్పష్టత ఇవ్వాలని కోరింది. దీనిపై సీబీఐ తరఫు న్యాయవాది స్పందిస్తూ, దర్యాప్తు అధికారితో చర్చించి పూర్తి వివరాలు సమర్పించేందుకు రెండు వారాల గడువు కావాలని తెలిపారు. దీంతో తదుపరి విచారణను ఫిబ్రవరి 5కు సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 21 జనవరి 2026

# జిల్లాలో దేశంలోనే అతిపెద్ద సింగిల్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్.

**అత్యవసర సమయాల్లో నగరాలకు తక్షణ విద్యుత్ సరఫరాకు కీలకంగా నిలవనున్న ప్రాజెక్ట్.**

**డిసెంబర్ నాటికి ప్రాజెక్టు ప్రారంభానికి లక్ష్యం. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 20:**
నంద్యాల జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందే దిశగా దేశంలోనే అతిపెద్ద 600/1200 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన సింగిల్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో, సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో ఏర్పాటు కానున్న భారీ బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఎస్ ఇ సి ఐ డైరెక్టర్ శివకుమార్, డిప్యూటీ మేనేజర్లు శుభమ్ మిశ్రా, రోహిత్ చౌహాన్ సంబంధిత తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం నందిపాడు గ్రామంలో 38.4 ఎకరాల విస్తీర్ణంలో ద్వారా 600/1200 మెగావాట్ల సామర్థ్యంతో బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్ట్ స్థాపనకు భారత ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశంలోనే అతిపెద్ద బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టు నంద్యాల జిల్లాకు రావడం గొప్ప గౌరవమని, ఇది రాష్ట్రానికే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా నంద్యాల జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తుందని అన్నారు. డిసెంబర్ నాటికి ప్రాజెక్టును ప్రారంభించాలనే లక్ష్యంతో ఎస్ ఈ సి ఐ ముందుకు రావడం అభినందనీయమని పేర్కొంటూ, ప్రాజెక్టు వేగవంతంగా పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. భారీ గ్రీన్ ప్రాజెక్టుల ద్వారా జిల్లాకు పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం వల్ల జిల్లా ఆర్థికాభివృద్ధి వేగంగా జరుగుతుందని, తద్వారా స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి గణనీయంగా పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అలాగే, ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసిన జిల్లాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కూడా అదే దిశగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎస్ ఇ సి ఐ డైరెక్టర్ శ్రీ శివకుమార్ మాట్లాడుతూ, చాలా తక్కువ సమయంలో భూకేటాయింపు పూర్తిచేసి ప్రాజెక్టుకు అనుకూల వాతావరణం కల్పించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను ప్రత్యేకంగా అభినందించారు. ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు సకాలంలో మంజూరు కావడంలో జిల్లా కలెక్టర్ సమర్ధ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేయడంలో నంద్యాల జిల్లా యంత్రాంగం చూపుతున్న చొరవ ప్రశంసనీయమన్నారు. ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం, వేసవి కాలంలో లేదా అత్యవసర పరిస్థితుల్లో దేశంలోని ప్రధాన నగరాలకు విద్యుత్ కోతలు లేకుండా తక్షణమే 1200 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేయడమేనని ఆయన వివరించారు. పునరుత్పాదక ఇంధన వనరులైన సౌర, పవన శక్తుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, అవసరమైనప్పుడు విద్యుత్ నిల్వ చేసి, అవసరమైన సమయాల్లో గ్రిడ్‌కు సరఫరా చేసేలా ఈ ప్రాజెక్టును రూపకల్పన చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టును నిర్ణీత గడువులో మరింత వేగవంతంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో పరిష్కరించాల్సిన కీలక అంశాలను ఎఈసిఐ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా 665 కేవీ టవర్ల స్థల మార్పిడి, 765 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్ మార్పిడి, ప్రాజెక్ట్ విస్తరణ కోసం అదనపు ప్రభుత్వ భూమి కేటాయింపు, అలాగే ప్రాజెక్ట్ సైట్‌కు చేరుకునేందుకు అవసరమైన రహదారి సౌకర్యాల మెరుగుదల వంటి అంశాలను వారు ప్రస్తావించారు. ఈ సమస్యలన్నింటిపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కార చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇదే సందర్భంగా బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్రాజెక్ట్ ప్రాధాన్యతను కూడా అధికారులు వివరించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా పునరుత్పాదక శక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, పీక్ అవర్స్‌లో విద్యుత్ సరఫరా నిరంతరంగా అందించడం, గ్రిడ్ స్థిరత్వాన్ని పెంపొందించడం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో కూడా నిరాఘాటంగా విద్యుత్ అందించే సామర్థ్యం ఈ ప్రాజెక్ట్‌కు ఉందని, కాలుష్యరహిత గ్రీన్ ఎనర్జీ పరిష్కారంగా ఇది భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, డోన్/బనగానపల్లె ఇన్‌చార్జి ఆర్డీఓ నరసింహులు, పరిశ్రమల శాఖ జీఎం మహబూబ్ బాషా, నేడ్‌క్యాప్ అధికారి వీరేంద్రతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలి.

**పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.**

**బెల్ట్ షాపులను పూర్తిగా నివారించాలి.**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు.**

**-జిల్లా ఎస్పి సునీల్ షేరాన్.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 20:**
జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ సునీల్ షేరాన్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకంపై జిల్లాలోని పాఠశాలల, కళాశాలల నుంచి ఏవైనా ఫిర్యాదులు వచ్చాయా అనేది పరిశీలించాలన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విస్తృతంగా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా పోలీస్ విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వాటిని వాడితే వచ్చే దుష్పరిమాణాలపై ఎక్సైజ్, సెబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్లలో విద్యార్థులను గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో బెల్టు షాపుల నివారణకు పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పాములపాడు మండలంలో బెల్ట్ షాపులు అధికంగా ఉన్నాయని వీటిని పూర్తిగా నివారించాలన్నారు. నాటు సారా తయారు చేస్తున్న చెంచుతాండాలు మారుమూల గ్రామాల ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి నాటు సారా తయారీ నుంచి వారిని పూర్తిగా విముక్తి పరచాలన్నారు. నందికొట్కూరు మండలంలోని షికారు కాలనీవాసులకు ఉపాధి అవకాశాలు కల్పించి నాటు సారా తయారీని నివారించాలన్నారు. పాఠశాలలు, కళాశాలలకు దగ్గరలో ఉన్న బ్రాందీ షాపులను ఇతర ప్రాంతాలకు తరలించాలన్నారు.

అనంతరం జిల్లా ఎస్పి సునీల్ షేరాన్ మాట్లాడుతూ....వివిధ ప్రాంతాల నుంచి దిగుమతి అయ్యే గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులతో పాటు రెవెన్యూ ఇతర శాఖల అధికారులు సహకరించాలన్నారు.

జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ల పరిదిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి గంజాయి ఇతర మత్తు పదార్థాలపై దాడులు నిర్వహించి అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడైతే మత్తు పదార్థాలు లభ్యమవుతున్నాయో ఆయా ప్రదేశాలను గుర్తించి తమకు తెలియజేయాలన్నారు. అన్ని విద్యాసంస్థలు కళాశాలల్లో విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సంబంధిత కళాశాలల యాజమాన్య కమిటీలకు సూచించారు.

ఈ సమావేశంలో ఎక్సైజ్,పోలీసు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డీఈవో, ఐసిడిఎస్ బీసీ, ఎస్సీ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ధర్మాన్ని స్థాపించేందుకు అవతరించిన స్త్రీ మూర్తి కన్యకా పరమేశ్వరి అమ్మవారు.

**సమాజ శ్రేయస్సు కోసం,ధర్మ రక్షణ కోసం ఆత్మార్పణ చేసిన త్యాగమూర్తి శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు... -జిల్లా ఎస్పీ సునిల్ షోరాణ్.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 20:**
శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సంధర్భంగా నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిల్ షోరాణ్ అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం అంటే వాసవి మాత తన భౌతిక దేహాన్ని విడిచిపెట్టి, పరమాత్మలో లీనమైన పవిత్రమైన రోజు, ఆర్యవైశ్యులు ఈ రోజును అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. పురాణాల ప్రకారం, పార్వతీ దేవి పరమశివుడిని వివాహం చేసుకోవడానికి కన్యగా ఉండి ఘోర తపస్సు చేశారు. అయితే లోక కంటకుడైన బాణాసురుడిని సంహరించడం కోసం తన తపస్సు పూర్తి కాకముందే, భక్తుల కోరిక మేరకు శివకళ్యాణం జరగకుండా ఆగిపోయి, అమ్మవారు కన్యా రూపంలోనే ఉండిపోయారు. అమ్మవారికి కుంకుమార్చన, జలాభిషేకం, సామూహిక పారాయణాలు ఉంటాయి. వివాహం పూర్తి కాకపోయినా, తపస్సు అసంపూర్తిగా ఉన్నా, తన భక్తుల రక్షణ కోసం అక్కడే కొలువై ఉండాలని నిర్ణయించుకున్న ఆ మహా తల్లిని మనం పూజిస్తున్నాము. ఆమె ఆత్మార్పణకు గుర్తుగా కన్యకా పరమేశ్వరి రూపంలో వెలసి నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు,సాయుధ బలగాల డిఎస్పి శ్రీనివాసులు,రిజర్వు ఇన్స్పెక్టర్ లు మంజునాథ్,సురేశ్ బాబు, ఆర్.ఎస్.ఐ లు హర్షవర్ధన్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నితిన్ నబిల్ కు అభిరుచి మధు అభినందనలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 20:**
భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ నితిన్ నబిల్ కి బీజేపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ.. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడంలో నితిన్ నబిల్ నాయకత్వం కీలకంగా నిలుస్తుందన్నారు. పార్టీ సిద్ధాంతాలు, జాతీయవాద భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయనకు విశేష అనుభవం ఉందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న వేళ, జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిల్ పార్టీకి మరింత శక్తిని అందిస్తారని అభిరుచి మధు విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ నంద్యాల జిల్లా కమిటీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, పార్టీకి రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన మూడవ తరగతి విద్యార్థిని.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 20:**
నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన మూడవ తరగతి విద్యార్థిని కె. నాగసారిక (తండ్రి : కె. సుబ్బారాయుడు) వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించి పాఠశాలకు, జిల్లాకు గర్వకారణంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గారు తెలిపారు. మంగళవారం కలెక్టర్ చాంబర్ లో కె. నాగసారిక విద్యార్థినిని ఘనంగా సత్కరించి అభినందించారు. కేవలం 28 సెకన్లలో 100 హిందీ పదాలను అత్యంత వేగంగా ఉచ్చరించి ఈ ప్రతిష్టాత్మక రికార్డును సాధించిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విజయం నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యా ప్రమాణాలకు నిదర్శనమని తెలిపారు.

# రాష్ట్రంలోని విద్యాశాఖ కార్యాలయాలపై విచారణ జరపాలి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 20:**
మదనపల్లి డీఈఓ కార్యాలయ ఏడి రాజశేఖర్, క్లర్క్ మున్నా కలిసి లంచాలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు చిక్కిన అంశం విదితమే. గతంలో కూడా కర్నూలు జిల్లాలో డిప్యూటీ ఇఓ సుకుమార్, సూపరింటెండెంట్ కామరాజు కూడా లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. ఇతర జిల్లాల్లో ఎంఇఓ లు కూడా లంచాలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారని బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె సతీష్ కుమార్ తెలిపారు. కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ డీఈఓ, ఆర్జేడీ కార్యాలయాల్లో దొరికిన వారే దొంగలుగా చూపుతున్నారు. కానీ అన్ని కార్యాలయాల్లో పని చేస్తున్న అధికారులు ఎయిడెడ్ స్కూల్స్ లలో తప్పుడు పద్ధతిలో నియామకాలు చేపట్టుట కొరకు, జీతాలు, ఇంక్రిమెంట్లు చెల్లించుట కొరకు, ప్రైవేట్ స్కూల్స్ అనుమతి కొరకు, ఇర్రెగ్యులర్ గా ఉంటున్న టీచర్లకు అండగా నిలుస్తూ కాపాడుట కొరకు అందరూ అధికారులు సిబ్బంది లంచాలు తీసుకుంటూ పనిచేస్తున్నారు. కావున ఆర్జేడీ, డిఇఓ కార్యాలయాల్లో పనిచేయుచున్న అధికారుల సిబ్బందిపై విచారణ చేయాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ తరుపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అప్పుడు ఇంకా చాలామంది లాంచావాతారలు దొరికే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు.



**ఆంధ్ర ప్రగతి గుంతకల్లు జనవరి 20:**
కోరిన కోర్కెలు తీర్చే భక్తుల ఇల వేల్పుగా విరాజిల్లు తున్న ముత్యాలమ్మ తల్లికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగా రాజు వేకువ జామున అమ్మవారిని ప్రత్యేక ఆలంకరణ చేశారు. పలు గ్రామాల నుంచి భక్తు లు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వా మివారిని దర్శించుకున్నారు. కోర్కెలు నెరవేరిన భక్తులు స్వామివారికి మొక్కులు నెరవేర్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి మాట్లాడుతూ.. ఆది, మంగళ, శుక్రవారాల్లో ముత్యాలమ్మవ్వ వారికి భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# కేసీ కెనాల్‌లో గుర్తు తెలియని వృద్ధురాలి మృతి.

## ..గుర్తింపు కోసం పోలీసుల విజ్ఞప్తి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 20:**
నంద్యాల మండలం చాబోలు గ్రామ పరిధిలోని కేసీ కెనాల్‌లో గుర్తుతెలియని వృద్ధురాలు మృతదేహంగా లభ్యమైందని నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్.ఈశ్వరయ్య తెలిపారు.
ఈ ఘటనపై కేసు నమోదు చేసి,దర్యాప్తు చేపట్టినట్లు సీఐ ఈశ్వరయ్య వెల్లడించారు.మృతురాలి శరీరంపై నలుపు రంగు,ఎరుపు రంగు పూల డిజైన్ గల నైటీ ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.వృద్ధురాలి గుర్తింపు ఇప్పటివరకు తెలియరాలేదని,ఆమెకు సంబంధించిన వివరాలు సేకరించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గత వారం రోజులలో మహిళల మిస్సింగ్ కేసులు నమోదు అయి ఉన్నాయా??అనే కోణంలో కూడా పోలీసులు విచారణ చేపట్టారు.ఈ వృద్ధురాలిని ఎవరైనా గుర్తిస్తే లేదా ఆమె వివరాలు తెలిసిన వారు ఉంటే,లేదా తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవలి కాలంలో మహిళ మిస్సింగ్ కేసులు నమోదు అయి ఉంటే వెంటనే నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.సమాచారం అందించేందుకుసీఐ : 91211 01092 ఎస్ఐ : 99858 65553 నంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ ఘటనపై పూర్తి సమాచారం అందిన అనంతరం తదుపరి వివరాలు వెల్లడిస్తామని నంద్యాల తాలూకా సిఐ ఈశ్వరయ్య తెలిపారు.

# బి ఐ ఎస్ యాప్ గోడపత్రిక ఆవిష్కరణ.



**ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 20:** బి ఐ ఎస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని బంగారు మరియు ఇతర వస్తువుల నాణ్యతను పరిశీలించండి అనే వాల్పోస్టర్లను డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ చేతులమీదుగా డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం ఏఈ నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా డోన్ మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై రఘు అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ హాజరయ్యారు ప్రత్యేక ఆహ్వానితులుగా ఆర్ పి ఐ పార్టీ రాష్ట్ర నాయకులు భూమా నాగన్న హుస్సేన్ అప్ప సామాజిక కార్యకర్త మహమ్మద్ రఫీ సంకల్ప రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు మధుశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు మాట్లాడుతూ.. బిఐఎస్ జాతీయ ప్రభుత్వ సంస్థ వారు యాప్ను ప్రవేశపెట్టారని ఆ యాప్ డౌన్లోడ్ చేసుకుంటే కొన్న బంగారు వస్తువులను యాప్ ద్వారా పరిశీలిస్తే బంగారులో నాణ్యత స్వచ్ఛత యాప్ తెలియజేస్తుందని ప్రతి ఒక్కరు యాప్ డౌన్లోడ్ చేసుకుని వస్తువులలో నాణ్యతను చూసి కొనుగోలు చేసి తగిన బిల్లును పొందాలని తెలియజేశారు. అదేవిధంగా డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.. వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రకారము నష్టపోయిన వినియోగదారులు కన్స్యూమర్ ఫోరంనకు పోకుండా న్యాయవాదులతో సంబంధం లేకుండా నేరుగా ఆన్లైన్ ద్వారా రాష్ట్రస్థాయి జాతీయస్థాయి ఫోరంలకు ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చని ఆన్లైన్ ద్వారా తగిన న్యాయం పొందవచ్చు అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు కాల్వ ఓం నారాయణ రిటైర్డ్ ప్రభుత్వ హెడ్మాస్టర్ లక్ష్మీ దేవమ్మ మున్సిపల్ ప్రభుత్వ ఉద్యోగులు తదితరులకు వినియోగదారుల హక్కుల పరిరక్షణ పై ముద్రించిన కరపత్రంలను అందజేస్తూ వినియోగదారుల రక్షణ చట్టం పై అవగాహన గావించడం జరిగినది.

# చుంచు లక్ష్మి నరసింహ కు ప్రతిభకు దక్కిన డాక్టరేట్ పట్టా.

## నిరుపేద కుటుంబాల్లో పుట్టి అరుదైన గౌరవం సాధించిన పేదింటి బిడ్డ.







**ఆంధ్ర ప్రగతి శిరివేళ్ళ జనవరి 20:** సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో పుట్టిన పేదింటి బిడ్డ చుంచు లక్ష్మి నరసింహ అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నాడు. యర్రగుంట్ల గ్రామ పంచాయతీ పరిధిలోగల చుంచు నరసింహ (టైలర్) కుమారుడు లక్ష్మి నరసింహ ఫిజియో థెరపీ లో గ్రాడ్యుయేట్ పూర్తి చేసి ఫిజియోథెరపీలో ప్రతిభ కనబరిచిన సందర్భంగా కడప పట్టణంలోని రిమ్స్ ఆసుపత్రి వారు ద్వారా డాక్టరేట్ పట్టా అందుకున్న చుంచు లక్ష్మి నరసింహ ను పలువురు ప్రశంసలు పొందుతున్నారు.
కార్పొరేట్ కళాశాలలో కోచింగులు లేకుండా గ్రామీణ పరిధిలోనే ఉన్నత విద్యను పూర్తి చేసుకోవడం ఫిజియోథరిపిలో డాక్టరేట్ పట్టాను పొందడం అభినందించదగ్గ విషయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# డోన్ రైల్వే స్టేషన్లో రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ కు వినతి పత్రం.

## - సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.





**ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 20:** వృద్ధులకు కరోనా ముందు గతంలో రాయితీ ఉండేది ప్రస్తుతం లేదు దాన్ని పునరుద్ధించాలని వేడుకుంటున్నాము. అన్ని ఫ్లాట్ ఫారంలలో గ్రానైట్ బండలు పరిచారు కొన్ని నీళ్ళు పడిన వర్షం పడిన ప్రయాణికులు జారి పడతారు. కావున అవి జారకుండా రఫ్ చేయించాలని కోరారు. అన్ని రైల్వే స్టేషన్లో వాటర్ బాటిల్స్ మరియు ఆహారం కొన్ని సార్లు అధిక రేట్లకు అమ్ముతున్నారు. వాటిని నియంత్రించాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకుంటున్నారు. బేతంచర్ల లో కరోనా ముందు ఎక్స్ ప్రెస్ రైలు ఆగేవి ఆ తర్వాత ఆపడం లేదు కావున మళ్లీ ఆగేవిధంగా చేయించాలి. తుంగభద్ర రైలు డోన్ దాకా వచ్చేటట్టు చేయించాలి. నంద్యాల మీదుగా విజయవాడకు పోవడానికి రైళ్ళు ఎక్కువ వేయించాలి. డోన్ రైల్వేస్టేషన్లో లిఫ్టు ఎక్స్లెటర్లు వేయించాలని వందే భారత రైలు డోన్లో ఆపే విధంగా చేయించాలి. డెమో రైల్లో బాత్రూంలు కల్పించాలి. డోన్ రైల్వేస్టేషన్లో గుంటూరు పోవడానికి నాలుగో ఫ్లాట్ ఫారం నుంచి బయలుదేరుతుంది. అక్కడికి పోవడానికి ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతుంది కావున ఒకటి లేదా రెండు ఫ్లాట్ఫారంలో బయలుదేరే విధంగా ఏర్పాటు చేయించాలని సామాజిక కార్యకర్త డోన్ పి మహమ్మద్ రఫి కోరారు. డోన్ ఏ యన్ బంగ్లా బ్యాక్ సైడ్ మరియు అమ్మ హోటల్ ఏరియాలో రైల్వే స్టేషన్ బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని ఎక్స్ప్రెస్ రైల్వే జనరల్ బోగీలను కొన్ని ఎక్కువగా ఏర్పాటు చేయించే విధంగా చేయించాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ కు ప్రజా సమస్యల అర్జీ ఇచ్చారు.

# బైండోవర్ కేసు నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తి అరెస్ట్

## ...30 రోజులు జైలు శిక్ష. - గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి.




**ఆంధ్ర ప్రగతి గడివేముల జనవరి 20:**
గతంలో పలుకేసులలో ముద్దాయిగా ఉంటూ ఇప్పటికీ సుమారు 8 నెలల క్రిందట అనగా 24-04-2025 తేదీ రాత్రి సమయాలల్లో నంద్యాల టౌన్ కు చెందిన కొంత మంది వ్యక్తులతో కలసి అనుమానాస్పదముగా గడిగరేవుల గ్రామంలో తిరగుతూ గ్రామస్తులతో గొడువపడి వుండగా ముద్దాయిని గడివేముల పోలీసు వారు ఎటువంటి చట్ట వ్యతిరేకకార్య కలాపాలలో పాల్గొనకుండా సత్ప్రవర్తన కల్గి ప్రజా శాంతికి భంగం కల్గించకుండా వుండాలని గడివేముల తహశీల్దార్ మరియు మండల కార్యనిర్వాహక మెజిస్ట్రే ట్ వద్ద హాజరుపరచగా ముద్దాయి ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయకుండా ఒక సంవత్సర కాలం సత్ప్రవర్తన కల్గి వుంటానని ఒప్పుకోవడం జరిగింది. ఈ సంవత్సరకాలంలో ఏదైనా నేరం చేసిన యెడల నేను .1,00,000/-( అక్షరాల ఒక లక్ష రూపాయలు) చెల్లించుటకు సమ్మతించి స్వంత పూచీకత్తు ఇవ్వడం జరిగింది.
ముద్దాయి పై బైండోవర్ కేసు నిబంధనలను ఉల్లంఘించి నంద్యాల మండలం కొత్తపల్లే గ్రామంలో ఒక వ్యక్తి పై దాడి చేసిన వుండి నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ నందు జతీ చీశీ 267/2025 గా 03.12.2025 వ తేదీ కేసు పెట్టగా ముద్దాయి సదరు కేసులో జైలు కు వెళ్ళి వచ్చినందున,
కేసులోని ముద్దాయిని గడివేముల తహశీల్దార్ మరియు మండల కార్యనిర్వాహక మెజిస్ట్రేట్ వద్ద హాజరుపరచగా భారతీయ నాగరిక్ సురక్ష సంహిత నిభందన 141 1(బి) ప్రకారము సత్ప్రవర్తన ఉల్లంఘన నోటీస్ యిచ్చి మీరు రూ .1,00,000/-( అక్షరాల ఒక లక్ష రూపాయలు) చెల్లించమని తెల్పగా ముద్దాయి సదరు ఉల్లంఘన నోటీస్ లో తెల్పిన మేరకు రూ .1,00,000/-( అక్షరాల ఒక లక్ష రూపాయలు) ను చల్లించలేను అని తెల్పినందున గడివేముల తహశీల్దార్ మరియు మండల కార్యనిర్వాహక మెజిస్ట్రేట్ యిచ్చిన ఉత్తర్వుల మేరకు ముద్దాయిని 20/01/2026 వ తేదీ మధ్యాహ్నం వీ=ా ాటటఅవివ వద్ద గడివేముల గ్రామం & మండలము నందు అరెస్టు చేసి నంద్యాల సబ్ జైల్ కు పంపడమైనది.

# రైతు సంఘం రాష్ట్ర నాయకులు అప్పలరాజు పై పీడీ యాక్ట్ ను ఎత్తివేయాలి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 20:**
అనకాపల్లి జిల్లా రైతు నాయకుడు ఎం అప్పలరాజు పై అక్రమంగా పెట్టిన పిడి చట్టాన్ని ఎత్తివేయాలి.అప్పలరాజును తక్షణమే జైలు నుండి విడుదల చేయాలని, ఏలూరు జిల్లా బుట్టయిగూడెం గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ నిర్బంధం అపాలని కోరుతూ సిపిఎం కార్యాలయం లో మాభూమి- మా హక్కు, అక్రమంగా పెట్టిన కేసులను రద్దు చేసుకుని పీడియాక్ట్ ను ఉపసంహరించుకోవాలని పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, వి యేసురత్నం, జిల్లా నాయకులు లక్ష్మణ్ ,బాల వెంకట్ ,ఎమ్మార్ నాయక్, సీనియర్ నాయకులు తోటమద్దులు, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్ పి వెంకట లింగం మండల నాయకులు కృష్ణ లు పాల్గొనడం జరిగింది.
అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టీ. రమేష్ కుమార్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా రైతు నాయకుడు ఎం. అప్పలరాజుపై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా పి. డి. చట్టం పెట్టి 2025 డిసెంబర్ 24 నుండి విశాఖ సెంట్రల్ జైలు లోనిర్బంధించింది.గంజాయి వ్యాపారులు, మానవ అక్రమ రవాణా చేసే వ్యక్తులు, భూ కబ్జాదారులు, గూండాలు, రౌడీలపై పెట్టాల్సిన పీ.డీ. చట్టాన్ని రైతు నాయకుడు ఎం. అప్పలరాజు పై ప్రయోగించి జైల్లో నిర్బంధించటాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నదని,అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న బల్క్ డ్రగ్ వల్ల సముద్ర తీర ప్రాంతం కాలుష్య కారకంగా మారుతుంది. మత్స్య సంపద దెబ్బతింటుంది. మత్స్యకారులు ఉపాధి కోల్పోతారు. ప్రజలు, రైతుల ఆమోదం లేకుండా వ్యవసాయ భూములను పరిశ్రమల నిర్మాణానికి తీసుకోకూడదని 2013 భూసేకరణ చట్టం చెపుతున్నది. దానికి విరుద్ధంగా మిట్టల్ స్టీల్ పరిశ్రమ కొరకు, నిస్సాన్ స్టీల్ కొరకు వ్యవసాయ యోగ్యమైన రైతుల భూములను బలవంతంగా తీసుకోవడాన్ని రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు వ్యతిరేకిస్తున్నారు. వారికి అండగా ఉన్నాడన్న అక్కసు తో రైతు నాయకుడు అప్పలరాజు పై ప్రభుత్వం పి.డి.చట్టాన్ని ప్రయోగించింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజల అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించే దిశగా కాకుండా నిరంకుశంగా నిర్బందాన్ని ప్రయోగించి ప్రజా ఉద్యమాలను అణిచివేయాలని ప్రయత్నం చేస్తున్నది. ఇది ఏ మాత్రం సరైనది కాదు. అప్పలరాజు విషయంలో రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును, చట్టం పరిధిలో శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కును రాష్ట్ర ప్రభుత్వం పీడి చట్టం ప్రయోగించడం ద్వారా కాలరాస్తున్నది. ఈ రకమైన నిరంకుశ వైఖరిని మానుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే అప్పలరాజు పై పెట్టిన పీ.డీ. చట్టాన్ని రద్దు చేయాలని, జైలు నుండి విడుదల చేయాలని కోరారు.ఏలూరు జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన బుట్టాయిగూడెం మండలం ఇనుమూరు గ్రామంలో 1/70 చట్టానికి భిన్నంగా గిరిజన రైతుల సాగులో ఉన్న భూములలో వేసిన మొక్కజొన్న ఇతర పంటలను బుట్టాయిగూడెం తాసిల్దార్, ఎస్సై, పోలీసులు కలిసి ట్రాక్టర్ తో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సైని ప్రశ్నించిన గిరిజనుల పైన ఎస్సై బౌతికంగా దాడి చేశాడు. మహిళలు అని చూడకుండా మగ పోలీసులే మహిళలను జాకెట్లు చింపి చేయి పట్టుకుని పక్కకు లాగివేశారు. అడ్డువచ్చిన గిరిజన రైతులను లాఠీతో కొడితే తల పగిలి రక్తగాయమైంది. ఈ ఘటనలో దౌర్జన్యం చేసిన పోలీసుల మీద, రెవెన్యూ అధికారుల మీద ఎలాంటి చర్య తీసుకోకపోగా గిరిజనులపైనే తప్పుడు కేసు నమోదు చేశారు.విశాఖపట్నం లో విద్యార్థి సంఘాల కార్యకర్తలపై రౌడీ షీట్ ఓపెన్ చేశారు.ఈ రకంగా అనకాపల్లి జిల్లా రైతు నాయకుడు అప్పలరాజు పై పెట్టిన పి. డి. చట్టం, ఏలూరు జిల్లా ఇనుమూరు గిరిజనులపై అక్రమంగా పెట్టిన కేసులు, విద్యార్థులపై పెట్టిన రౌడీషీట్లను అన్నింటిని ఎత్తివేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# శ్రీశైలం, దోర్నాలలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటన

## ఆలయ అభివృద్ధిపై అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష





**నంద్యాల జనవరి 20 ఆంధ్ర ప్రగతి**
శ్రీశైలంకు వచ్చే భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని శ్రీశైలం దేవస్థానానికి ప్రత్యేక విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శాఖాధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు శ్రీశైలం, దోర్నాల ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆలయ అభివృద్ధి పనులు, భక్తుల సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై, శ్రీశైలం దేవస్థానానికి సంబంధించిన భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుపై విస్తృతంగా చర్చించారు. అలాగే శ్రీశైలం మల్లిఖార్జున స్వామి, అమ్మవార్ల రథం సులభంగా తిరిగేలా అవసరమైన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి కావాలని స్పష్టం చేశారు. దోర్నాల వద్ద చెంచు గిరిజనులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాటామంతీ నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచులు చేసిన విజ్ఞప్తులకు మంత్రి సానుకూలంగా స్పందించారు. గిరిజన తండాలకు ప్రస్తుతం అమలులో ఉన్న సోలార్ విద్యుత్ తరహాలోనే వ్యవసాయ అవసరాలకూ విద్యుత్ అందించే విధానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి, మౌలిక వసతులు, గిరిజన సంక్షేమానికి సంబంధించిన అన్ని పనులు మూడు నెలల లోపు పూర్తయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి స్పష్టంగా ఆదేశించారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు మంత్రితో కలిసి పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ లో అక్రమాలపై కమిషనర్ కొరడా.

## బకాయిల వసూలు అక్రమ షెడ్ తొలగింపు.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 20:**
నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ లో ఉన్న కూరగాయల మార్కెట్ లో మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ బి శేషన్న ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మార్కెట్ పరిధిలోని మున్సిపల్ షాపులు రూములను కమిషనర్ స్వయంగా పరిశీలించి నిర్వహణ లోపాలపై అధికారులను ప్రశ్నించారు. మున్సిపల్ రూములు షాపులకు సంబంధించి పాత బకాయిలు చెల్లించకుండా కొనసాగుతున్న వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపాల్టీకి రావాల్సిన పన్నులు బకాయిలను పూర్తిగా చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బకాయిల విషయంలో నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో భాగంగా మున్సిపాల్టీకి చెందిన ఒక షాపుపై అనుమతి లేకుండా అక్రమంగా రేకుల షెడ్ నిర్మించి వినియోగిస్తున్న విషయం గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన షెడ్ కు తాళం వేశారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలను ఇకపై సహించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. అలాగే మార్కెట్ లోని కొన్ని షాపులు తమ ముందు ప్రదేశాలను ఆక్రమించి వ్యాపారం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని గుర్తించి వాటిని తొలగించారు. మార్కెట్ రోడ్డు పై ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యాపారాలు జరపవద్దని వ్యాపారులకు గట్టిగా సూచించారు. ప్రజలు సులభంగా రాకపోకలు సాగించేలా మార్కెట్ పరిసరాలను పరిశుభ్రంగా క్రమబద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కూరగాయల మార్కెట్ కు వచ్చే వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత మార్కెట్ కమిటీపై ఉందని కమిషనర్ తెలిపారు. శుభ్రత పారిశుధ్యం ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ ఎమ్ ఈ గురప్పయాదవ్. రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విక్రమ్ శభరిష్ తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆదిత్యుడే ఆదిదేవుడు.

## డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.

## నందికొట్కూరు నందు ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.





ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జనవరి 20:సకల ప్రాణులలో జీవశక్తిని నింపే చైతన్య ప్రధాత సూర్యభగవానుడేనని, ప్రతి జీవరాశిలో సూర్యుని తేజస్సు ప్రవేశిస్తేనే సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం నందు మంగళవారం ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగు పండితులు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిరాజ, డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డి శ్రీమద్రామాయణంలో శ్రీరాముడు చేసిన ఆదిత్య ఉపాసన, సూర్యభగవానుని మహిమలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నాగభూషణ శర్మ, అర్చకులు సురేశ్ స్కాలర్స్ పాఠశాల కరెస్పాండంట్ కాళ్ళురి లక్ష్మి, ధార్మిక సంస్థల ప్రతినిధులు అల్వాల బాలయ్య, హేమలత జి.భాస్కర రెడ్డి, బి. రమణ రెడ్డి, శెట్టి రవీంద్ర ప్రసాద్, బి.సురేశ్, కాంతారెడ్డి, మోహన్ రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ. శివశంకర రెడ్డి,పుల్లారెడ్డి, రమణయ్య, రామిరెడ్డి, , రాముతో పాటు ఆదిత్య హృదయం పారాయణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నైపుణ్యాలు తో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలి.

## ...శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల లో ఎస్బిఐ యూత్ లైఫ్ ఆఫ్ ఇండియా ఓరియంటేషన్ ప్రోగ్రాం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 20:**
విద్యార్థులు నైపుణ్యాలు తో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలి శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల చైర్మెన్ జి.రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు.
శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో *SBI Youth Life of India* ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఓరియంటేషన్ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ డా. జి. రామకృష్ణ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా కవిప్రియ శివకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రగతి రెడ్డి విజయకాంత్ విశేషంగా పాల్గొని తమ సందేశాలతో విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమ ఆరంభంలో అతిథులకు స్వాగతం పలికిన అనంతరం, విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడే విధంగా ఎస్బిఐ యూత్ లైఫ్ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ లక్ష్యాలు, అవకాశాలు ప్రయోజనాలను వివరించారు.
ముఖ్య అతిథి శ కవిప్రియ శివకుమార్ విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం అందిస్తూ, యువతలో నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రాజెక్ట్ అమలు విధానం, పాల్గొనే విధానం, కెరీర్ అవకాశాలపై స్పష్టమైన సమాచారం ఇచ్చారు.
తదనంతరం పి పి టి ప్రదర్శన ద్వారా ప్రాజెక్ట్ వివరాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థులు ప్రాజెక్ట్ లక్ష్యాలు, కార్యాచరణ విధానం మరియు భవిష్యత్తులో పొందగల లాభాలను స్పష్టంగా తెలుసుకున్నారు.
కళాశాల చైర్మన్ డా. జి. రామకృష్ణ రెడ్డి తన ప్రసంగంలో విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, నైపుణ్యాలతో పాటు నైతిక విలువలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు. ప్రగతి రెడ్డి , విజయకాంత్ విద్యార్థులకు ప్రోత్సాహకరమైన మాటలతో కార్యక్రమానికి మరింత ఉత్సాహం నింపారు.
కార్యక్రమం చివర్లో విద్యార్థులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ముద్రిత, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, కళాశాల అధ్యాపకులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఓరియంటేషన్ ప్రోగ్రాం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి మరియు భవిష్యత్తు కెరీర్‌కు దోహదపడే విధంగా ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

# ఇన్స్పెక్టర్ రామును మర్యాదపూర్వకంగా కలిసిన కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి.



**ఆంధ్రప్రగతి శిరివెళ్ల జనవరి 20:** శిరివెళ్ల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డి. రాముని, అలాగే నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కే. మధుసూదన ని ఈ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా నూతన సీఐ, ఎస్సై కి శాలువా కప్పి, పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి పోలీసు అధికారులతో మాట్లాడుతూ, సిరివెళ్ల మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. ప్రజల భద్రత, చట్టసువ్యవస్థ పరిరక్షణలో పోలీసులు అంకితభావంతో పనిచేయాలని, ప్రజలుపోలీసుల మధ్య సమన్వయం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన సీఐ డి. రాము మరియు ఎస్సై కే. మధుసూదన సానుకూలంగా స్పందిస్తూ, సిరివెళ్ల మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి న్యాయపరంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల మండల కేంద్ర సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాస్ రెడ్డి, సిరివెళ్ల మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పాలూరి శివరామిరెడ్డి, సిరివెళ్ల నాగుల చెరువు ప్రెసిడెంట్ సూర రామ గారు, సిరివెళ్ల గ్రామ టీడీపీ నాయకులు, అలాగే సిరివెళ్ల మండల పరిధిలోని పలు గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొని నూతన సీఐ, ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిశారు.

# కడప ఇస్తేమా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు.

**సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులకు మంత్రుల ఆదేశం.**

**5 లక్షలకు పైగా భక్తులు వస్తారని అంచనా.**

**ఇస్తేమా ఏర్పాట్లపై సమీక్ష చేసిన మంత్రులు ఎన్ఎండి ఫరూక్, సవితమ్మ, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.**





**ఆంధ్ర ప్రగతి కడప జనవరి 20:**
కడపలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఇస్తేమా నిర్వహణ ఏర్పాట్లను రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. కొప్పర్తి పారిశ్రామికవాడ సమీపంలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో జాతీయ స్థాయి తబ్లిగి జమాతే ఇస్తేమా నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులను మంత్రులు ఆదేశించారు. మంగళవారం మంత్రుల బృందంతో పాటు కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ బీటెక్ జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , జిల్లా ఎస్పీ నచికేత్,వివిధ శాఖల అధికారులతో కలసి ఇస్తేమా నిర్వహణ తుది ఏర్పాట్లపై సమీక్ష చేశారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ తో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ముస్లింలు తరలివస్తున్నారు. దాదాపు 5 లక్షల పైగా ముస్లింలు ఇస్తేమాకు హాజరవుతారని పేర్కొన్న మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. లక్షలాదిగా తరలివస్తున్న వారందరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని, సమన్వయంతో అన్ని ప్రభుత్వ శాఖలు ముందుకు సాగాలని మంత్రులు ఎన్ఎండి ఫరూక్, సవితమ్మ, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచనలు చేశారు.
ఇస్తేమా కు తరలివచ్చే లక్షలాది మంది భక్తులకు భద్రతా ఏర్పాట్లు, రవాణా నిర్వహణ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వైద్య శిబిరాలు తదితర అంశాలపై మంత్రులు ఫరూక్, సవితమ్మ, రాంప్రసాద్ రెడ్డి లు అధికార యంత్రాంగానికి పలు సూచనలు చేశారు. ఇస్తేమా కు తరలి వచ్చే భక్తులు భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, కార్యచరణబద్ధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని మంత్రుల ఆదేశించారు. జాతీయ స్థాయి జమాతే తబ్లిగి ఇస్తేమా నిర్వహణ ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.25 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించిన మైనారిటీ మంత్రి ఫరూక్ తెలిపారు.

**జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ మాట్లాడుతూ**
జనవరి 23, 24, 25 తేదీలలో జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి “శుభే ఆంధ్రాకే ఖురానోకా దీనీ ఇజ్తెమా“ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్ల ను చేస్తున్నామని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు మైనార్టీ సోదరులు నిర్వహిస్తున్న ఇస్తేమా కార్యక్రమం ను మైనార్టీ సోదరులు ఎంతో నిజాయితీగా, సేవాభావంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని,ఇది చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ కలిసి చేసుకునే అతి పెద్ద మైనార్టీ పండుగ గా ఈ ఇస్తేమా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం ను అత్యంత ప్రాధాన్యత గా తీసుకొని,ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఆదేశించారని, ఈ నేపథ్యంలో కలెక్టర్, ఎస్పీ స్థానిక శాసనసభ్యులు పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించారనన్నారు. ప్రభుత్వం అన్ని విభాగాల ద్వారా అవసరమైన వసతులు, త్రాగునీరు, రోడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్సులు ఏర్పాటు చేసిందని. 100 పడకల ఆసుపత్రి, 350 మంది పారిశుధ్య కార్మికులు, బస్సు సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశారని,మైనార్టీలను గౌరవించే కూటమి ప్రభుత్వం సహకారంతో ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలన్నారు.

**రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ మంత్రి మాట్లాడుతూ**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. మూడు రోజులు పాటు జరిగే ఇస్తేమా కార్యక్రమానికి ఆంధ్రా, తెలంగాణ నుండి కూడా పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు రావడం జరుగుతుందనన్నారు. ముఖ్యంగా ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించి రోడ్ మ్యాపు, త్రాగునీరు, విద్యుత్, మెడికల్,ట్రాఫిక్, బందోబస్తు, ఫైర్ సేఫ్టీ, బ్యారికెట్స్ వంటి తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఇస్తేమా కార్యక్రమం ప్రశాంత వాతావరణం లో జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలనన్నారు. ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.25 కోట్లు విడుదల చేసిందన్నారు.

**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...**
ఇస్తేమా కార్యక్రమ నిర్వహణ కు ఇది వరకే తీసుకున్న నిర్ణయం ప్రకారం అందరూ అంగీకరించిన ప్రణాళిక ను అనుసరించి వివిధ రకాల పనులను చేపట్టడం జరిగిందని,ఈ పనులు దాదాపుగా పూర్తయ్యాయని మిగిలిన పనులను బుధవారం లోపు పూర్తి దశకు చేరుకునే స్థితిలో ఉన్నాయన్నారు ముఖ్యంగా ఏపీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు పనులు, ఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా త్రాగునీటి సరఫరా, ట్రాన్స్‌కో ద్వారా విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా కమిటీకి సహకారంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 4 తాత్కాలిక ఆసుపత్రులు, 4 అంబులెన్సులు ఏర్పాటు చేసి,డాక్టర్లు అందుబాటు లో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే తాత్కాలిక మరుగుదొడ్ల నిర్వహణ తో పాటు భద్రత కోసం సీసీ కెమెరా లను కూడా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని తెలిపారు

**జిల్లా ఎస్ పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ...**
ఇస్తేమా కార్యక్రమ నిర్వాహకులతో పోలీస్ శాఖ సమన్వయంతో సెక్యూరిటీ మరియు సేఫ్టీ ప్లాన్‌ను రూపొందించడం జరిగింది. ఇందులో ట్రాఫిక్ సెక్టార్ నుంచి రూట్ క్లియరెన్స్ వరకు సెక్టర్ వారీగా విభజించి ప్రణాళిక అమలుచేయబడుతుందనన్నారు.. సమావేశం నిర్వహించే ప్రాంతాన్ని భద్రత మరియు సురక్షిత దృష్టి కోణంతో నిర్వహించడంతో పాటు, పార్కింగ్ స్థలాలను కూడా పూర్తిగా ఎంపిక చేయడం జరిగిందని, అదే విధంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను అమలు చేస్తామని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ నందు ట్రాన్స్‌కో, వైద్య ఆరోగ్య శాఖ, ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ... కమలాపురం నియోజకవర్గ పరిధిలో ఇస్తేమా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషమని, ఈ కార్యక్రమ నిర్వహణలో ఎక్కడ కూడా ఎలాంటి ఆవంచానీయ సంగటనలు జరగ కుండా ఎవరికి అంతరాయం జరగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. కలెక్టర్ గారు సంబంధిత అధికారులతో కమిటి ఏర్పాటు చేశారని,నేను కూడా అందుబాటులో ఉంటాము అని, గౌ.ముఖ్యమంత్రి గారి తరపున నుండి మాకు ఆదేశాలు అందాయన్నారు. ఈ కార్యక్రమాన్ని మా కమలాపురం నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన కమిటి వాళ్ళ అందరికి కూడా ధన్యవాదాలు తెలిపారు.
ఈ సమీక్ష లో డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు,కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏపి ఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తి,డిపివో రాజ్యలక్ష్మి, ఏపీఎస్పీడిసిఎల్ ఎన్ఈ రమణ,ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ ఏడుకొండలు, ఆర్ అండ్ బి ఎస్ఈ చంద్ర శేఖర్,నాయకులు బిటెక్ రవి,అమీర్ బాబు, తదితర అధికారులు, కమిటీ కార్యవర్గ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# వరుస ఎన్నికలతో ఖజానాపై భారం !

**జనవరి 20 ఆంధ్ర ప్రగతి**
ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగే. అలాగే ఓటర్లకు కూడా పండగలాగే సాగుతోంది. ఓట్ల పండగ ఎప్పుడు జరుగుతందన్న భావనలో ఓటర్లు ఉన్నారు. ఇంటికి కనీసం ఓ పదివేలయినా దక్కుతాయని భావిస్తున్నారు. నిజానికి తెలంగాణలో పంచాయితీ, పరిషత్, మున్సిపల్ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఇటీవల పంచాయితీ ఎన్నికలను పూర్తి చేశారు. అయితే ఈ ఎన్నికలన్నీ ఒకేదఫా నిర్వహించి ఉంటే ఖజానాపై భారం తప్పేది. ప్రజలకు భారం తప్పేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి విడతలుగా ఎన్నికలు జరగడం ఇష్టం. జమిలిగా ఎన్నికలు జరిపితే తాము అనుకున్నట్లుగా ఫలితాలు రాకుంటే అభాసుపాలవు తారు. అందుకే తొలుత పంచాయితీ ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బహుశా ఈ ఫిబ్రవరిలో పంచాయితీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఆ తరవాత మార్చిలో జడ్పీ ఎన్నికలు జరగవచ్చు. ఇలా విడతలుగా ఎన్నికలు జరిగినా.. ఖజానా గుల్లయినా రాజకీయ పార్టీలకు వచ్చే నష్టం లేదు. ఆ నష్టమేదో ప్రజలు పన్నుల రూపంలో భరిస్తారు. ఇకపోతే ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కావడంతో రానున్న వారం రోజుల్లో కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. వార్డులు, డివిజన్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా కసరత్తు చేస్తోంది. ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌ను హస్తగతం చేసుకునేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తోంది. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్యాండిడేట్లను గెలిపించుకునే బాధ్యతను మంత్రికి అప్పగించింది. ఒక్కో మంత్రిని ఇన్‌ఛార్జులుగా నియమించుకుంది. పార్లమెంట్ నియోజకవర్గానికో ఇన్‌చార్జీను నియమించింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు పార్టీ సింబల్ మీద జరగనుండడంతో అభ్యర్థుల ఎంపిక దగ్గరి నుంచి పోలింగ్ పూర్తయ్యేంత వరకు జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎన్నికల సమయంలో ఏ చిన్న పొరపాటు జరిగినా గెలుపోటములపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీంతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు వ్యూహారచనలో ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఒక కీలకమైన అడుగు పడింది. రాష్ట్ర మున్సిపల్ రిజర్వేషన్ల జాబితా ఖరారు కావడంతో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ వివరాలను తన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఈ




జాబితాలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు , వార్డుల వారీగా కేటాయించిన రిజర్వేషన్లను స్పష్టంగా పొందుపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 116 మున్సిపాలిటీ లు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో ఉన్న 2,996 వార్డులు , డివిజన్లకు ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్గం ఫిబ్రవరి నెలలో ఈ ఎన్నికల నిర్వహణకు ఆమోదాన్ని తెలిపింది. ప్రస్తుతం రిజర్వేషన్ల ప్రక్రియ కూడా విజయవంతంగా పూర్తి కావడంతో, ఎన్నికల నిర్వహణకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏ క్షణంలోనైనా అధికారికంగా మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. అభ్యర్థులు , రాజకీయ పార్టీలు ఈ రిజర్వేషన్ల ఆధారంగా తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకునే పనిలో నిమగ్న మయ్యారు. ఇకపోతే ఇప్పటికే మున్సిపల్ చైర్మన్లు, వార్డుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో పట్టణాల్లో ఎన్నికల వేడి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఏ వార్డు ఎవరికి రిజర్వ్ అవుతుందోననే టెన్షన్‌తో ఉన్న
ఆశావహులు రిజర్వేషన్లు ఖరారు కావడంతో టికెట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఇక ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టాయి. వార్డుల వారీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న అభ్యర్థులు, వారి గెలుపోటములపై ప్రభావం చూపే అంశాలను బేరీజు వేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులను సిద్ధం చేసుకుంటున్నారు. రాజకీయ పార్టీ లీడర్లు అభ్యర్థుల ఎంపికలో బిజీగా ఉన్నారు. యువ ఓటర్లకు గాలం వేసేందుకు వార్డుల్లో ఆశావహులు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఫిబ్రవరిలో పట్టణపోరు ప్రారంభం కానుంది. అందుకు అన్ని పార్టీలు కసరత్తులో ఉన్నాయి. గెలుపుపై ధీమాగానూ ఉన్నాయి. అయితే ప్రతి ఎన్నికల్లోనూ పార్టీలు గెలుస్తున్నాయి. ప్రజలు ఓడుతున్నారు. దీనిని వారు గుర్తించడం లేదు. డబ్బులు తీసుకుని ఓట్లు వేయడం పెరిగింది. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో ఇది బయటపడింది. డబ్బులు తీసుకుని ఓట్లు వేయలేదని కొందరు అభ్యర్థులు తమ డబ్బులను వాపస్ ఇవ్వాలని నిలదీసారు. ఇలాంటి సంస్కృతి పోతే తప్ప నిజాయితీగా ఎన్నికలు సాగవు.

# కన్నుల పండుగగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ మహోత్సవం.

## ...ఆర్యవైశ్యులకు గుర్తింపు 2506 ఏళ్ళు పూర్తయ్యింది.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 20:**
నంద్యాల పట్టణంలోని నూనె పల్లె,నంద్యాలలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది.నంద్యాల జిల్లా నూనెపల్లె,నంద్యాలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఆత్మహార్పణ దినోత్సవం కన్నుల పండగ జరిగినది. ఉదయం 5 గంటలకు మూలవిరాట్ అభిషేకము, హోమము ఉదయం 6;30 హోమం ప్రారంభం గంటలకు 10:00గంటలకు పూర్ణాహుతి 10;30 గంటలనుండి సామూహిక ఉచిత కుంకుమార్చన, గ్రామములో ఉండే ఆర్యవైశు ్యలందరికీ తీర్థప్రసాదాలు , విందు ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి, నూనెపల్లిఆర్యవైశ్య సంఘం, ప్రెసిడెంట్ ఆత్మకూరు సుదర్శన్ శెట్టి ,సెక్రెటరీ, కాల్వ విజయ శేఖర్,కార్యదర్శి ,పోలా వరప్రసాద్,యువజన సంఘం ప్రెసిడెంట్ మారం నాగరాజు, సెక్రెటరీ,గుబ్బ రజనీకాంత్ , మారం శ్రీనివాసులు, గుంటూరు సుమంత్, మాలపాటి రఘువీర్ కుమార్, శ్రీకాకుళం



రంజిత్ ,మేడ నాగేంద్ర ప్రసాద్ ,సూరా నాగేంద్ర, మహిళా మండలి, ప్రెసిడెంట్ . కళావతి, రాజేశ్వరి ,నంద్యాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాసి శ్రీనివాసులు ( వాసు ) అడ్డగాళ్ల మధు సాధన రావు, బై సాని రామ శేషు,మిరియాల వెంకట రామ్ ప్రసాద్,అచ్యుత సుధాకర్ ,తాడువాయి నారాయణ సంఘాల కమిటీ సభ్యులు ఆర్య వైశ్యులు పాల్గొని విజయవంతం చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరాశక్తి కి పదునాలుగు నామాలలో కన్యకా ఒకటి.ఈ కన్యకా అని పేరు పరమేశ్వరి అను పదాన్ని జోడించి శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరిగా మన పూర్వీకులు అనాదిగా ఆరాధిస్తున్నారు. శ్రీ కన్యకాపరమేశ్వరి దేవియే అంధకార బంధమైన ఈ ప్రపంచంలో అహింసా జ్యోతిని వెలిగించుటకై వాసవీ అను నామంతో కుసుమాంబ,కుసుమ గుప్తలకు తెలుగింటి ఆడపడుచుగా పవిత్ర గోదావరి తీరంలో జన్మించి తన అపూర్వ ఆత్మార్పణ ద్వారా వర్ణాశ్రమాచార్య ధర్మ సంరక్షణ చేసిందన్నారు.అహింసా పరమో ధర్మ అను వేదోక్తినీ






కార్య రూపంలో చూపించి ప్రపంచంలో ప్రథమ సత్యాగ్రహి అయిందన్నారు. శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి అగ్నిగుండంలో ప్రవేశించి ఆత్మార్పణం చేసి మనము ఆర్యవైశ్యులు అని గుర్తింపు తెచ్చి ఈ రోజుకు 2506 సంవత్సరాలు అయిందన్నారు.అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో కొలత బృందం తో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసు

## విచారణలో దూకుడు పెంచిన ఇడి

## మూడు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు


తిరువనంతపురం **జనవరి 20 ఆంధ్ర ప్రగతి**
శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసుపై విచారణ జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. ఇటీవల సుప్రీం కూడా ఈ ఏసుపై సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ కేసు విచారణలో భాగంగా మంగళవారం మూడు రాష్ట్రాల్లోని 21 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేరళ, కర్ణాటక, తమిళనాడులలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావన్‌కోర్ దేవశ్వం బోర్డు మాజీ అధ్యక్షుడు పద్మకుమార్‌లకు సంబంధం ఉన్న ప్రాంతాల్లోను, వారి సన్నిహితులకు సంబంధించిన ఇళ్లల్లోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు ఈ కేసుపై కేరళ హైకోర్టు పర్యవేక్షణలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం కూడా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మరింత క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టడానికి బంగారు తాపడాల పునరుద్ధరణ పనుల్లో భాగమైన ఇతర అధికారులను కూడా విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఇటీవల అరెస్టైన టీడీబీ మాజీ అధ్యక్షులు ఎ.పద్మకుమార్, మాజీ సభ్యుడు కె.పి.శంకరదాస్‌ల హయాంలోనే ఈ అక్రమాలకు బీజం పడిందన్నారు. శబరిమల ఆలయంలో ఆన్-సైట్ తనిఖీ చేయాలని కేరళ హైకోర్టు ఇటీవల సిట్ అధికారులను ఆదేశించింది. మరోవైపు ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థకు బదిలీ చేయాలని భక్తులు, పలువురు అధికారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసులో ఆలయ ప్రధాన పూజారి సహా ఇప్పటివరకు 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు.



# జాతీయగీతాలపనకు నిరాకరణ

## తమిళ అసెంబ్లీ నుంచి నిష్క్రమించిన గవర్నర్

చెన్నై **జనవరి 20 ఆంధ్ర ప్రగతి** : తమిళనాడు శాసనసభ సమావేశంలో తన ప్రసంగాన్ని చదవకుండానే గవర్నర్ ఆర్.ఎన్.రవి నిష్క్రమించారు. ఈ ఏడాది శాసనసభ తొలి సమావేశం మంగళవారం ప్రారంభం కాగా తన ప్రసంగాన్ని చదవకుండానే ఆయన వాకౌట్ చేశారు. తమిళతల్లి ప్రార్థనా గీతం తర్వాత జాతీయగీతం ఆలపించాలని సభాపతిని గవర్నర్ కోరగా అందుకు నిరాకరించడంతో ఆయన వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. అన్ని శాసనసభల్లోనూ గవర్నర్ ప్రసంగానికి ముందు, తర్వాత జాతీయగీతాన్ని పాడతారని, ఇక్కడ ప్రసంగానికి ముందు ఆలపించాలని కోరినా ఉద్దేశపూర్వకంగానే నిరాకరించారని లోక్‌భవన్ వెల్లడించింది.



# 26 నుంచి ఫిబ్రవరి 1 వరకు విశాఖ ఉత్సవ్

## లోగో, టీ షర్ట్, ఈవెంట్ బ్రోచర్స్ లాంచ్ చేసిన అనిత


విశాఖపట్నం,**జనవరి 20 ఆంధ్ర ప్రగతి**
విశాఖపట్నం ప్రజలకు, ఎన్డీఏ కూటమికి అవినాభావ సంబంధం ఉందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. హెల్దీ, వెల్తీ, హ్యాపీనే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో భిన్న వాతావరణం ఉంటుందని తెలిపారు. అనకాపల్లి జిల్లా వైభవం చాలా గొప్పదని చెప్పుకొచ్చారు. ఈనెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు విశాఖ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కర్టెన్ రైజ్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో లోగో, టీ షర్ట్, ఈవెంట్ బ్రోచర్స్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు అనిత, కందుల దుర్గేశ్, కొల్లు రవీంద్ర, బాల వీరాంజనేయ స్వామి, సంధ్యారాణి ఎంపీ, ఎమ్మెల్యేలు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత ప్రసంగించారు. ఏకకాలంలో విశాఖపట్నం, అనకాపల్లిలో ఈ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగరం నుంచి శిఖరం వరకు టైటిల్‌తో.. ఇండియాస్ బి÷-గగెస్ట్ బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు




వెల్లడించారు. అనకాపల్లి జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని వివరించారు. ఏటికొప్పాక బొమ్మలు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాయని వివరించారు. ఈ ఉత్సవాల్లో ప్రజలు పోలీసులకు సహకరించాలని హోంమంత్రి అనిత సూచించారు. మూడు జిల్లాల్లో విశాఖ ఉత్సవ్‌ను అద్భుతంగా డిజైన్ చేశారని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి రోజులు ఉన్నాయని తెలిపారు. విశాఖలో యోగా డే గిన్నిస్ రికార్డ్ సాధించిందని వెల్లడించారు. విశాఖ ఉత్సవ్ గ్రాండ్ సక్సెస్ అవుతుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తాగితే ఆరుకు కాఫీ తాగాలి, తింటే అనకాపల్లి బెల్లం తినాలని.. చూస్తే విశాఖ ఉత్సవ్‌ను చూడాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. అరకు అందాలను మరింత అందంగా చూపించేలానే ప్రయత్నంతో విశాఖ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విశాఖ ఉత్సవ్‌ను మూడు జిల్లాల ప్రజలు విజయవంతం చేయాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. విశాఖ ఉత్సవ్‌ను దేశంలోనే పెద్ద బీచ్ ఫెస్టివల్‌గా బ్రాండింగ్ చేస్తున్నామని టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. సంక్రాంతి ఘనంగా చేసుకున్నామని అన్నారు. విశాఖ ఉత్సవ్ ఘనంగా నిర్వహించుకోవడానికి అందరూ సహకరించాలని కోరారు. విశాఖ ఉత్సవ్‌లో స్థానిక కళాకారులకు అవకాశం కల్పించాలని సూచించారు. స్థానికంగా ఉన్న వంటకాలను విశాఖ ఉత్సవ్‌లో ప్రోత్సహించాలని పల్లా శ్రీనివాసరావు కోరారు

# దావోస్‌లో ఐబీఎం చైర్మన్ తో సీఎం చంద్రబాబు కీలక సమావేశం

**జనవరి 20 ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రపంచ ప్రఖ్యాత టెక్ సంస్థ ఐబీఎం (×దీవీ) చైర్మన్, సీఈవో అరవింద్ కృష్ణతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్, ప్రత్యేకించి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రతిపాదించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు ఐబీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. క్వాంటం టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు పూర్తి సహకారం అందించాలని వారు ఐబీఎంను కోరారు. ఈ భేటీ ఫలప్రదంగా జరిగిందని, రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి ఇది దోహదపడుతుందని అధికారులు తెలిపారు.ఇదే భేటీలో యువతకు కృత్రిమ మేధ (ూ×)లో శిక్షణ ఇచ్చే అంశంపైనా చర్చ జరిగింది. దేశవ్యాప్తంగా 50 లక్షల మంది యువతకు ఏఐలో నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఐబీఎం సిద్ధంగా ఉందని అరవింద్ కృష్ణ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 10 లక్షల మంది యువతకు అవకాశం కల్పించాలని మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు.ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ) వార్షిక సదస్సులో భాగంగా చంద్రబాబు, లోకేశ్ బృందం టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు వరుస భేటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఐబీఎంతో జరిగిన ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 21 జనవరి 2026

# గంభీర్ తప్పిదం వల్లే ఘోర ఓటమి

## • వెటరన్ బ్యాటర్ అజింక్యా రహానే




టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అనాలోచిత నిర్ణయాల కారణంగానే న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయం ఎదురైందని వెటరన్ బ్యాటర్ అజింక్యా రహానే అన్నాడు. జట్టులో తరుచూ మార్పులు చేయడం టీమిండియా ఓటమిని శాసించిందని అభిప్రాయపడ్డాడు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో టీమిండియా కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ గెలిచిన టీమిండియా.. తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. 38 ఏళ్ల తర్వాత భారత గడ్డపై న్యూజిలాండ్ తొలి వన్డే సిరీస్ గెలిచింది. ఈ పరాజయం నేపథ్యంలో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు మేనేజ్‌మెంట్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఈ పరాజయంపై మాట్లాడిన రహానే.. టీమిండియా ఓటములపై బరాబర్ ప్రశ్నలు వస్తాయని తెలిపాడు. 'జట్టు ప్రదర్శనపై కచ్చితంగా కఠినమైన ప్రశ్నలు ఎదురవుతాయి. భారత్ గత 9 వన్డేల్లో ఐదు ఓడిపోయింది. అందుకు కారణం.. జట్టులో అతిగా మార్పులు చేయడం. అందుకే మేనేజ్‌మెంట్ నుంచి ఆటగాళ్లకు తమ స్థానాలపై భరోసా కావాలని చెబుతున్నా. ప్రపంచకప్ వంటి మెగా టోర్నీలకు సిద్ధమవుతున్నప్పుడు మేనేజ్‌మెంట్ నుంచి ఆటగాళ్లకు భద్రతతో పాటు స్పష్టత అవసరం. ఒక నిర్దిష్ట ఫార్మాట్‌లో కొందరు ఆటగాళ్లను ఆడించాలనుకున్నప్పుడు.. ఆ విషయంలో వారికి స్పష్టత ఉండాలి. ఓటములు ఎదురైనప్పుడు ప్రశ్నలు వస్తాయి. అది చాలా సహజం. ఎందుకంటే అభిమానులు భారత క్రికెట్‌తో అంతగా ముడిపడి ఉంటారు. భారత బాగా ఆడాలని, మ్యాచ్ గెలవాలని, సిరీస్ గెలవాలని కోరుకుంటారు.

# జడేజా వన్డేల్లో రిటైర్మెంట్ తీసుకుంటున్నాడా?

భారత్ క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకరిగా ఉన్న రవీంద్ర జడేజా కెరీర్ ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉన్నట్టు కనిపిస్తోంది. గత దశాబ్దం కాలంగా మూడు ఫార్మాట్‌లలో టీమ్ ఇండియాకు వెన్నెముకగా నిలిచిన ఈ సౌరాష్ట్రస్టార్ తాజాగా తన రిటైర్మెంట్‌పై చేసిన వ్యాఖ్య సంచలనంగా మారుతున్నాయి. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో జడేజా ప్రదర్శనఆశించిన స్థాయిలో లేదు. ఆల్‌రౌండర్‌గా జట్టులో తన ప్రాధాన్యతను నిరూపించుకోవాల్సిన చోట ఆయన విఫలమయ్యాడు. మూడు మ్యాచ్‌ల్లో కలిపి కనీసం ఒక్క వికెట్ కూడా తీయలేకపోవడం, అలాగే బ్యాటింగ్‌లో మూడు ఇన్నింగ్స్‌లు ఆడి కనీసం 30 పరుగులు కూడా చేయలేకపోవడం అభిమానులను, విశ్లేషకులను విస్మయానికి గురి చేసింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఒక వీడియో విపరీతంగా వైరల్ అవుతుంది. అందులో రవీంద్ర జడేజా, వికెట్ కీపర్ బ్యాట్ రిషబ్ పంత్ ఒక కార్యక్రమంలో పాల్గొని సరదాగా ముచ్చటించారు. ఆ సమయంలో వారిద్దరినీ మీరు ఎప్పుడైనా సినిమాల్లో నటించాలని అనుకున్నారా అని ప్రశ్నించగా పంత్ సమాధానమిస్తూ.... నేను ఇంకా దాని గురించి ఆలోచించలేదు. నన్ను క్రికెట్ ఆడనివ్వండి, జడేజా భాయ్ గురించి నాకు తెలియదు. అని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి జడేజా స్పందిస్తూ నవ్వుతూనే ఒక బాంబు పేల్చారు. అంటే నా సమయం అయిపోయిందని పరోక్షంగా చెబుతున్నాడు అని జడేజా వ్యాఖ్యానించారు. పైకి ఇది నవ్వుతూ అన్న మాట అయినప్పటికీ అంతర్జాతీయ క్రికెట్‌లో తన ప్రస్థానం ముగింపు దశకు చేరుకుదని సంకేతాన్ని ఆయన ఇచ్చారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే 2024 టీ 20 ప్రపంచ కప్ తర్వాత జడేజా టీ 20 ఇంటర్నేషనల ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అతను ప్రస్తుతం ఆయన కేవలం టెస్టు, వన్డే క్రికెట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. జడేజా తర్వాత వాషింగ్టన్ సుందర్ లేదా అక్షర్ పటేల్‌లలో ఒకరు వన్డేలలో అతని స్థానంలో రావచ్చు. అయితే, ఇద్దరు ఆటగాళ్లు చాలా కాలంగా భారతదేశం కోసం వన్డే క్రికెట్ ఆడుతున్నారు. అక్షర్ ఇప్పటివరకు 71 వన్డేలు, వాషింగ్టన్ 29 వన్డే మ్యాచ్‌లు ఆడారు.





# స్టేడియంలో చెలరేగిన మంటలు.. ప్రాణభయంతో పరుగులు తీసిన జనం!

ఆస్ట్రేలియాలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ మ్యాచ్‌లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. మంగళవారం (జనవరి 20) పెర్త్ వేదికగా పెర్త్ స్కార్చర్స్, సిడ్నీ సిక్సర్స్ మధ్య క్వాలిఫైయర్ మ్యాచ్ జరుగుతుండగా, స్టేడియంలోని ఒక భాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పెర్త్ ఆప్టస్ స్టేడియం భవనానికి బయటి వైపు ఉన్న ఒక గది నుంచి నల్లటి పొగ భారీగా ఆకాశంలోకి వ్యాపించడంతో స్టేడియంలో ఉన్న వారంతా భయాందోళనకు గురయ్యారు. మ్యాచ్ జరుగుతున్న సమయంలోనే ఈ ఘటన జరగడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో పెర్త్ స్కార్చర్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో స్టేడియం భవనం నుంచి పొగ రావడం టీవీ స్క్రీన్లపై స్పష్టంగా కనిపించింది. వెంటనే అప్రమత్తమైన స్టేడియం సెక్యూరిటీ సిబ్బంది, అగ్నిమాపక దళం అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

అదృష్టవశాత్తూ ఈ ప్రమాదం స్టేడియం బయటి గదిలో జరగడంతో ప్రాణనష్టం తప్పింది. ఆటగాళ్లకు లేదా ప్రేక్షకులకు ఎటువంటి హాని కలగలేదు. కాసేపు గందరగోళం నెలకొన్నప్పటికీ, మంటలు అదుపులోకి రావడంతో మ్యాచ్‌ను యథావిధిగా కొనసాగించారు.

# వరల్డ్ కప్‌లో అగ్రస్థానంలో టీమిండియా

ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ 2026లో భారత యువ జట్టు విజయ యాత్ర కొనసాగిస్తోంది. శనివారం బంగ్లాదేశ్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఆయుష్ కెప్టెన్సీలోని టీమిండియా 18 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ విజయంతో భారత్ అధికారికంగా సూపర్-6 దశకు చేరుకుంది. సూపర్-6కు అర్హత సాధించిన మొదటి జట్టుగా భారత్ నిలిచింది. అంతకుముందు జరిగిన తొలి మ్యాచ్‌లో అమెరికాను 6 వికెట్ల తేడాతో చిత్తు చేసిన భారత్, ఇప్పుడు వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి గ్రూప్-బిలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఈ మెగా టోర్నీలో మొత్తం 16 జట్లు తలపడుతున్నాయి. వీటిని నాలుగు గ్రూపులుగా విభజించగా, ప్రతి గ్రూపు నుంచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్-6కు వెళ్తాయి. ప్రస్తుతం భారత్ ఉన్న గ్రూప్-బిలో న్యూజిలాండ్ రెండో స్థానంలో ఉండగా, అమెరికా మూడో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్ తన మొదటి మ్యాచ్‌లో ఓడిపోయి చివరి స్థానంలో ఉంది. భారత్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకోవడం విశేషం. మిగిలిన గ్రూపుల విషయానికి వస్తే.. గ్రూప్-ఏలో శ్రీలంక, గ్రూప్-సిలో ఇంగ్లండ్, గ్రూప్-డిలో ఆఫ్ఘనిస్తాన్ తమ ఆధిపత్యాన్ని చాటుతున్నాయి. ఆశ్చర్యకరంగా గ్రూప్-డిలో బలమైన దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్ల కంటే ఆఫ్ఘనిస్తాన్ ముందంజలో ఉంది. పాకిస్తాన్ గ్రూప్-సిలో ఇంగ్లండ్ తర్వాత రెండో స్థానంలో కొనసాగుతోంది. భారత జట్టు తదుపరి మ్యాచ్‌లలో ఇదే ఫామ్ కొనసాగిస్తే, ఆరోసారి టైటిల్ గెలవడం కష్టమేమీ కాదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఒకే రోజు రెండు భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్‌లు..!





టోర్నీ ఏదైనా సరే భారత్, పాకిస్తాన్ జట్లు తలపడుతున్నాయంటే వచ్చే కిక్కే వేరు. ఇరు దేశాల అభిమానులే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ ఫ్యాన్స్ సైతం భారత్ వర్సెస్ పాక్ మ్యాచ్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు అన్న సంగతిని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక ఇప్పుడు అందరి దృష్టి ఫిబ్రవరి 15 పైనే ఉంది. ఎందుకంటే ఆ రోజు టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్, పాకిస్తాన్ జట్లు తలపడనున్నాయి. అయితే.. అదే రోజు మరో భారత్ వర్సెస్ పాక్ మ్యాచ్ కూడా జరగనుంది. తొలి మ్యాచ్ లో పురుషుల జట్లు తలపడనుండగా రెండో మ్యాచ్ మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్‌లో భాగంగా జరగనుంది. మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ షెడ్యూల్‌ను ఆసియా క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసింది.

# తిలక్ వర్మ ప్లేస్‌లో ఆడేది ఎవరు?

## • నేటినుండి విండీస్ తో భారత్ తొలి టీ20 మ్యాచ్ • జట్టులో కొన్ని కీలక మార్పులకు అవకాశం • జట్టులోకి రానున్న శ్రేయస్ అయ్యర్




వన్డే సిరీస్‌ను కోల్పోయిన కసిలో ఉన్న టీమిండియా, ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లో కివీస్‌ను దెబ్బకొట్టేందుకు సిద్ధమైంది. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం వేదికగా బుధవారం (జనవరి 21) రాత్రి 7 గంటలకు తొలి టీ20 మ్యాచ్ ప్రారంభం కానుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ గాయం కారణంగా ఈ సిరీస్‌లోని మొదటి మూడు మ్యాచ్‌లకు దూరం కావడం భారత జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ. అతనికి ఆపరేషన్ జరగడంతో, అతని స్థానంలో వెటరన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులోకి తీసుకున్నారు. అయితే, టీ20 వరల్డ్ కప్ 2026 జట్టులో ఉన్న ఇషాన్ కిషన్ కూడా రేసులో ఉన్నాడు. సుదీర్ఘ కాలం తర్వాత జట్టులోకి వచ్చిన ఇషాన్ కిషన్‌ను మిడిల్ ఆర్డర్‌లో ఆడిస్తారా లేక శ్రేయస్ అయ్యర్‌కు అవకాశం ఇస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. అయ్యర్ ప్రస్తుతం వరల్డ్ కప్ జట్టులో లేనందున, బ్యాకప్ ప్లేయర్‌గా అతన్ని పరీక్షించే అవకాశం ఉంది. ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతో కలిసి సంజూ శాంసన్ వచ్చే అవకాశం ఉంది. వికెట్ కీపర్ బాధ్యతలతో పాటు ఓపెనర్‌గా సంజూ తన మార్క్ చూపించాల్సి ఉంది. వన్డేల్లో వైఫల్యాలు చవిచూసిన సూర్యకుమార్ యాదవ్, తనకు ఇష్టమైన టీ20 ఫార్మాట్‌లో మళ్ళీ ఫామ్ అందుకోవాలని చూస్తున్నాడు. ఆల్ రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శివం దూబేలు జట్టుకు బలాన్ని ఇస్తున్నారు. ఇక ఫినిషర్ పాత్రలో రింకూ సింగ్ మరోసారి తన పవర్ చూపించడానికి సిద్ధమయ్యాడు. బౌలింగ్ విషయానికి వస్తే.. జస్ప్రీత్ బుమ్రా నాయకత్వంలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణాలు పేస్ బాధ్యతలు మోయనున్నారు. నాగ్‌పూర్ పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది కాబట్టి, వరుణ్ చక్రవర్తి ప్రధాన స్పిన్నర్‌గా బరిలోకి దిగడం ఖాయం. మరో స్పిన్ ఆప్షన్‌గా రవి బిష్ణోయ్ లేదా కుల్దీప్ యాదవ్‌లలో ఒకరిని ఎంచుకోవాల్సి ఉంటుంది. వన్డే సిరీస్ కోల్పోయిన భారత్, ఈ టీ20 సిరీస్‌ను విజయంతో ప్రారంభించి వరల్డ్ కప్ ముందర ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని భావిస్తోంది.




# జడేజా కోహ్లీని చూసి నేర్చుకోవాలి: అశ్విన్

పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక సలహా ఇచ్చాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తరహాలో జడేజా తన ఆటను మెరుగుపర్చుకోవాలని సూచించాడు. ఆటలో కొత్త ప్రయోగాలు చేయాలని జడేజాకు తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, కానీ అతను తన బౌలింగ్ శైలిని మార్చుకోడని చెప్పాడు. కొన్నేళ్లుగా బ్యాటింగ్, బౌలింగ్‌లో నిలకడగా రాణిస్తుండటంతోనే జడేజా ఇలా మొండిగా తయారయ్యాడని తెలిపాడు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో జడేజా దారుణంగా విఫలమయ్యాడు. బ్యాటింగ్‌లో తీవ్రంగా నిరాశపర్చిన జడేజా బౌలింగ్‌లో ఒకే ఒక్క వికెట్ తీసాడు. ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. అతని వైఫల్యం టీమిండియా విజయవకాశాలను ప్రభావితం చేసింది. ఈ సిరీస్‌లో 2 1తో భారత్ ఘోర పరాజయం చవిచూసింది. ఈ క్రమంలోనే తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా జడేజా గురించి మాట్లాడిన అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'జడేజాకు తాను నమ్మే కొన్ని బలాలు ఉన్నాయి. అతను తన బలాలకు మించి ఏమి చేయడు. కాస్త నెమ్మదిగా.. భిన్నంగా బౌలింగ్ చేయాలని సూచించినా పట్టించుకోడు. ఎందుకంటే జడేజా తన బలాలను నమ్ముకొనే బౌలింగ్ చేస్తాడు. అతని బలాలే కొన్నిసార్లు బలహీనతలుగా మారుతున్నాయి. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ మూడు విభాగాల్లో అతనికి ఉన్న నైపుణ్యం అసాధారణం. కానీ కొత్త ప్రయోగాలు చేయడు. నెట్స్‌లో క్యారమ్ బాల్స్ వేస్తాడు, కానీ మ్యాచ్‌లో మాత్రం ప్రయత్నించడు. లెజెండ్ అయిన జడేజాకు కోల్పోయేదేమీ లేదు. కొంచెం ఫంకీగా ఆడితే చూడాలని ఉంది. అతను నిరూపించుకోవాల్సింది కూడా ఏం లేదు. ఎప్పటికీ జడేజా దిగ్గజమే. విరాట్ కోహ్లీలా జడేజా కూడా తన ఆటను మెరుగుపర్చుకోవాలి. కోహ్లీ ప్రస్తుతం ఎలాంటి చింత లేకుండా ఆడుతున్నాడు. ఈ ప్రపంచానికి తానే రాజును అన్నట్లు ఆటను ఆస్వాదిస్తున్నాడు. అందుకే అతను ఇంత బాగా రాణిస్తున్నాడు. జడేజాకు ఇది సవాల్‌తో కూడిన సమయం. అక్షర్ పటేల్ అతని స్థానాన్ని భర్తీ చేసేందుకు సిద్దంగా ఉన్నాడు. జడేజా వన్డేల్లో ఎన్నో గొప్ప ప్రదర్శనలు చేశాడు. కానీ ఇప్పుడు చర్చంతా అతని బ్యాటింగ్ చుట్టూనే తిరుగుతోంది. స్పిన్నర్లపై తక్కువ స్ట్రైక్ రేట్ గురించి మాట్లాడుతున్నారు. అయితే ఇప్పుడే ఎవరి భవిష్యత్తుపై తీర్పు ఇవ్వడం తొందరపాటు అవుతుంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.




## 'దండోరా'పై ఎన్టీఆర్ ప్రశంసల జల్లు..
# ఓటీటీలో రికార్డుల మోత!

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'దండోరా' చిత్రంపై ప్రశంసల వర్షం కురిపించారు. ఇది ఎంతో లోతైన, శక్తిమంతమైన, ఆలోచింపజేసే చిత్రమని కొనియాడారు. సినిమా చూసిన అనంతరం తన అభిప్రాయాన్ని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయన పంచుకున్నారు.

"ఇప్పుడే దండోరా సినిమా చూశాను. ఇంతటి బలమైన రచనతో, మన మూలాలకు దగ్గరగా ఉండే కథను ఎంతో చక్కగా తెరకెక్కించిన దర్శకుడు మురళీ కాంత్ గారికి నా హ్యాట్సాఫ్" అని ఎన్టీఆర్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, బిందు మాధవి అద్భుతంగా నటించారని మెచ్చుకున్నారు. ఇంత మంచి ప్రయత్నాన్ని ప్రోత్సహించిన నిర్మాత రవీంద్ర బెనర్జీకి, చిత్ర బృందానికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీఆర్ వంటి అగ్ర నటుడి నుంచి ప్రశంసలు దక్కడంతో 'దండోరా' చిత్ర యూనిట్ ఆనందంలో మునిగిపోయింది. "ఎన్టీఆర్ అన్న నా పేరు పలికారు. ఇది నాకు చాలు" అంటూ దర్శకుడు మురళీ కాంత్ భావోద్వేగానికి గురవ్వగా, ఇదే తమకు అసలైన విజయమని నిర్మాత సంతోషం వ్యక్తం చేశారు. గతేడాది డిసెంబర్ 25న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. తాజాగా ఎన్టీఆర్ ప్రశంసలతో ఈ చిత్రానికి ఒక్కసారిగా క్రేజ్ వచ్చింది. ఫలితంగా ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్‌లో

# దృశ్యం-3 కోసం వెంకటేశ్ బిజీ

కథానాయకుడు వెంకటేశ్ ప్రస్తుతం చిరంజీవితో కలిసి 'మన శంకరవర ప్రసాద్‌గారు' చిత్రంతో థియేటర్లలో నవ్వులు పంచుతున్న సంగతి తెలిసిందే. ఇక ఆయన సోలో హీరోగా చేస్తున్న సినిమా 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం.47' శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈ వేసవిలోనే థియేటర్లలో సందడి చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. కానీ, దీని తర్వాత వెంకీ చేయనున్న సినిమా ఏదన్నది ఇంకా వెల్లడించలేదు. అయితే ఇప్పుడీ అంశంపై నిర్మాత సురేశ్‌బాబు నుంచి స్పష్టత వచ్చింది. త్రివిక్రమ్ సినిమా పూర్తయిన వెంటనే వెంకటేశ్ 'దృశ్యం 3' కోసం రంగంలోకి దిగనున్నట్లు వెల్లడించారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ సినిమాని హిందీ 'దృశ్యం 3'తో పాటుగా అక్టోబరులో విడుదల చేసే అవకాశముందన్నారు. ఇక ఇప్పటికే 'దృశ్యం 3' మలయాళ వెర్షన్ చిత్రీకరణ పూర్తి చేసుకోగా.. అది ఏప్రిల్‌లో విడుదల కానుంది.



# విజయ్ సేతుపతితో మణిరత్నం సినిమా హీరోయిన్‌గా సాయిపల్లవి ఖరారు

తనదైన నటనతో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న తమిళ నటుడు విజయ్ సేతుపతి వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన సూపర్ స్టార్ రజనీకాంత్ తో జైలర్ 2 తో పాటు టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాధ్ డైరెక్షన్ లో స్లమ్ డాగ్ అనే సినిమా అలాగే మరికొన్ని చిత్రాల్లో నటిస్తున్నారు. ఇదిలా ఉండగా విజయ్ సేతుపతి నెక్స్ట్ సినిమాపై కోలీవుడ్ లో ఒక ఆసక్తికర చర్చ జరుగుతుంది. తాజా సమాచారం ప్రకారం, విజయ్ సేతుపతి ప్రముఖ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో ఓ సినిమాలో నటించనున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ కథను మణిరత్నం తొలుత సిలంబరాసన్ టీఆర్ శింబు కోసం రాసుకున్నారట. అయితే కొన్ని కారణాల వల్ల శింబు ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదట. దీంతో అదే కథకు విజయ్ సేతుపతిని హీరోగా ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో విజయ్ సేతుపతికి జోడీగా సాయి పల్లవి నటించనున్నారు. సహజమైన నటనకు పేరు తెచ్చుకున్న సాయి పల్లవి, సుప్రసిద్ధ దర్శకులు మణిరత్నం డైరెక్షన్, విజయ్ సేతుపతి లాంటి పవర్‌ఫుల్ నటుడు కలిసి చేసే ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉంటాయనడంలో సందేహం లేదు. ప్రస్తుతం చేస్తున్న సినిమాల తర్వాత విజయ్ సేతుపతి కెరీర్‌లో ఈ మణిరత్నం సినిమాను సెట్స్ పైకి తీసుకువెళ్లాలా ఎ÷-లాన్ చేస్తున్నారట. ఈ చిత్రం సేతుపతి కెరీర్ లో ఓ ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# తల్లిదండ్రులు లేని ఆడపిల్లను ఇండస్ట్రీలో అందరూ టార్గెట్ చేస్తారు: ఈషా రెబ్బా

అచ్చ తెలుగు హీరోయిన్ ఈషా రెబ్బా తన కెరీర్‌లో ఎదుర్కొన్న కష్టాలను అందరితో పంచుకుంది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో అడుగుపెట్టి 12 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ ఆమె సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తోంది. తన స్కిన్ కలర్ వల్ల ఎదురైన అవమానాల గురించి ఇటీవల ఆమె మాట్లాడింది. 'ఓం శాంతి శాంతి' సినిమా ప్రమోషన్స్ సందర్భంగా ఈషా వెల్లడించిన విషయాలు చర్చనీయాంశంగా మారాయి. తన కెరీర్ ప్రారంభంలో ఒక ఫొటో షూట్ సమయంలో, ఒక స్టార్ డైరెక్టర్ తన శరీరాన్ని అంగుళం అంగుళం జూమ్ చేసి చూస్తూ... నీ మోచేతులు నల్లగా ఉన్నాయని, నీవు ఇంకా తెల్లగా ఉండాలని అన్నాడని... ఆ వ్యాఖ్యలు ఎంతో బాధించాయని చెప్పింది. ఆ మాటలు విన్న తర్వాత చాలా ఏడ్చానని, కొంచెం తెల్లగా పుట్టి ఉంటే బాగుండేది అనిపించిందని తెలిపింది. తన తల్లి మరణించిన 12వ రోజునే షూటింగ్ కు వెళ్లాల్సి వచ్చిందని... తల్లిదండ్రులు లేని ఆడపిల్లను ఇండస్ట్రీలో అందరూ టార్గెట్ చేస్తారని తెలిపింది. అంతేకాకుండా, సినిమాలలో అవకాశాలు రావాలంటే పార్టీలకు వెళ్లాలని, తెలుగు అమ్మాయి మాదిరి రిజర్వ్ గా ఉండకూడదని కొందరు సలహాలు ఇచ్చేవారని గుర్తు చేసుకుంది.



# శర్వానంద్‌కు కలసి వచ్చిన బాలయ్య సెంటిమెంట్



టాలీవుడ్‌లో కొన్ని చిత్రాలకు సంబంధించిన విశేషాలు భలే ఆసక్తికరంగా మారుతుంటాయి. అలాంటి సంఘటన ఒకటి హీరో శర్వానంద్ నటించిన నారి నారి నడుమ మురారి సినిమాకు జరిగింది. శర్వా హీరోగా రామ్ అబ్బరాజు డైరెక్షన్ లో అనిల్ సుంకర నిర్మించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ అయి సూపర్ హిట్ గా నిలిచింది. ఫెస్టివల్ సీజన్‌లో వచ్చిన చిత్రాల్లో చిన్న సినిమాగా వచ్చి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందుతూ బాక్సాఫీస్ వద్ద బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా మారింది. ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. దాదాపు 36 ఏళ్ల క్రితం నందమూరి బాలకృష్ణ హీరోగా, ఏ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో 'నారి నారి నడుమ మురారి' అనే సినిమా విడుదలై అప్పట్లో సూపర్ హిట్‌గా నిలిచింది. అందుకే అదే టైటిల్‌ను శర్వానంద్ సినిమా కోసం ఫిక్స్ చేయగానే, అది బాలకృష్ణ సినిమా టైటిల్ కదా అని ఆయన అనుమతి తీసుకోవాలని శర్వానంద్ స్వయంగా బాలకృష్ణకు ఫోన్ చేసి విషయం వివరించగా, ఈ విషయం నాకెందుకు చెప్తున్నావు, నిరభ్యంతరంగా టైటిల్ పెట్టుకో అంటూ బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. అంతేకాదు, టైటిల్ పెట్టుకోమని చెప్పడమే కాకుండా సినిమా షూటింగ్‌కు, టైటిల్ రివీల్ కు ముహూర్తం కూడా బాలకృష్ణ ఫిక్స్ చేశారట. ఇక భారీ సినిమాల మధ్య పోటీగా రిలీజ్ అయినా నారి నారి నడుమ మురారి శర్వా కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా నిలిచి ఇటు నిర్మాతలకు అటు డిస్ట్రిబ్యూటర్స్ కు భారీ లాభాలు తెచ్చిపెడుతోంది. ఈ విషయాన్నీ బాలయ్యకు చెప్పేందుకు శర్వానంద్ మరోసారి కాల్ చేయగా 'నా పేరు కాపాడావు? సినిమా సూపర్ హిట్ అయిందని తెలిసింది. ఇలానే రాబోయే రోజుల్లో మరిన్ని మంచి సినిమాలు చేయాలి' అంటూ శర్వానంద్‌ను దీవించారట బాలయ్య. ఆ సంతోషాన్ని తన ఫ్రెండ్స్ తో షేర్ చేసుకుంటూ ఇక నుంచి నా సినిమాలన్నింటికీ బాలయ్యతోనే ముహూర్తం పెట్టించుకుంటాను అని అన్నారట. మొత్తానికి, బాలయ్య టైటిల్ తో ఆయన పెట్టిన ముహూర్తంతో శర్వానంద్‌కు భారీ హిట్ అందుకున్నాడు.